
మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK
M.Sc B.Ed
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp :9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి


మనం
జనంకోసం అక్షర యజ్ఞం...
ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు
శనివారం | 14 | మార్చి | 2026 | పేజీలు : 12



## సింహగిరిపై డిజిటల్ విప్లవం

- భక్తుల కోసం
'సెల్ఫ్ సర్వీస్ కియోస్క్'లు ప్రారంభం

2వ పేజీలో



# అన్నదాతకు ప్రభుత్వం అండ

## — ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ —

**అనకాపల్లి , మార్చి 13 ( మనం న్యూస్ ) :** కూటమి ప్రభుత్వం రైతులకు ఎల్లవేళలా అండగా వుంటుందని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం (ఆర్ఏఆర్ఎస్)లో కలెక్టర్ విజయకృష్ణన్ అధ్యక్షతన 'అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ యోజన' కింద 2025-26కు సంబంధించి చివరి విడత నిధుల విడుదల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు

2వ పేజీలో



## పీఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు ఆర్థిక భరోసా : సి.ఎం రమేష్

**అనకాపల్లి , మార్చి 13 (మనసులో మాట) :** రైతు సంక్షేమమే దేశ అభివృద్ధికి పునాది అన్న దృక్పథంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం రైతులకు గొప్ప ఆర్థిక భరోసాగా

2వ పేజీలో

ప్రజారోగ్యం, మెకానికల్ అధికారుల తీరుపై

# మేయర్ ఆగ్రహం








# దొంగతనం కేసు ను చేధించిన కంచరపాలెం క్రైమ్ పోలీసులు

2వ పేజీలో

# అన్నదాతకు ప్రభుత్వం అండ

**ఒకటి తరువాయి**న సభలో కొణతాల మాట్లాడుతూ, ప్రభుత్వం అందజేస్తున్న పెట్టుబడి సాయం, రాయితీలు, ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం చేసుకొని అధిక పంట దిగుబడుల సాధన ద్వారా ఆదాయాన్ని పెంచుకోవాలని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలన్నీ నెరవేర్చిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌లకు దక్కుతుందన్నారు. 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ యోజన' కింద జిల్లాలో 2,42,536 మంది రైతులకు రూ. 134.27 కోట్లు విడుదల అయ్యాయని చెప్పారు. అనంతరం నమూనా చెక్కును విడుదల చేశారు. అంతకుముందు రైతులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, కార్పొరేషన్ల చైర్మన్లు పీలా గోవింద సత్యనారాయణ, మళ్ల సురేంద్ర, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, ఏఎంసీ వైస్‌చైర్మన్ కర్రి సత్యనారాయణ,వ్యవసాయాధికారి ఆశాదేవి, తదితరులు పాల్గొన్నారు.

**2,42,536 మంది రైతుల ఖాతాల్లో..రూ.134.27 కోట్లు జమ**

'అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ యోజన' కింద ప్రస్తు ఆర్థిక సంవత్సరంలో చివరి, మూడో విడత నిధులను ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసింది. జిల్లాలో 2,42,536 మంది రైతులకు రూ.134.27 కోట్లు మంజూరుకాగా ఆయా రైతుల బ్యాంకు ఖాతాలకు జమయ్యాయి. ఇందులో రూ.97.01 కోట్లు అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం, రూ.37.26 కోట్లు పీఎం కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని నమూనా చెక్కులను విడుదల చేశారు. అనకాపల్లి నియోజకవర్గానికి రూ.12.30 కోట్లు, చోడవరానికి రూ.28.38 కోట్లు, మాడుగులకు రూ.25.25 కోట్లు, నర్సీపట్నానికి రూ.19.69 కోట్లు, పాయకరావుపేటకు రూ.21.67 కోట్లు, ఎలమంచిలికి రూ.13.46 కోట్లు, పెందుర్తి నియోజకవర్గంలోని సబ్బవరం, పరవాడ మండలాలకు రూ.8.54 కోట్లు విడుదలయ్యాయి.

## పీఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు ఆర్థిక భరోసా : సి.ఎం రమేష్

**ఒకటి తరువాయి** నిలుస్తోందని రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్,అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.యం రమేష్ పేర్కొన్నారు. ఎంపీ క్యాంప్ కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడారు. పథకం ద్వారా ప్రతి సంవత్సరం రైతుల ఖాతాల్లోకి ఆరు వేలు నేరుగా జమ చేస్తూ రైతు కుటుంబాలకు ఆర్థిక మద్దతు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే మూడవ విడత కింద అనకాపల్లి జిల్లాలో కూడా ఈ పథకంద్వారా పెద్ద ఎత్తున రైతులు లబ్ధి పొందుతున్నా రన్నారు. జిల్లాలో మొత్తం 2,42,536 మంది రైతులకు రూ.134.27 కోట్ల రూపాయలు జమ చేసినట్లు ఆయన వెల్లడిం చారు.ఇందులో అన్నదాత సుభిక్ష పథకం కింద రూ.97.01 కోట్లు, పీఎం కిసాన్ పథకం కింద రూ.37.26 కోట్లు రైతుల ఖాతాల్లోకి జమ అయ్యాయని తెలిపారు.రైతుల అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి పనిచేస్తోందని, రైతు సంక్షేమం కోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రైతులకు ఆర్థికంగా బలం చేకూర్చు తోందని పేర్కొన్నారు. రైతులు సంతోషంగా ఉంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# దొంగతనం కేసును ఛేదించిన కంచరపాలెం క్రైమ్ పోలీసులు

**ఒకటి తరువాయి**

**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి , మార్చి 13 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నంలోని కంచరపాలెం పరిధిలో జరిగిన దొంగతనం కేసును కంచరపాలెం పోలీసులు ఛేదించారు. వెస్ట్ సబ్ డివిజన్ క్రైమ్ ఇంచార్జ్ ఏసిపి అన్నేపు నరసింహ మూర్తి. సంఘటనకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.బెట్టింగ్ లకు అలవాటు పడి నగరంలోని గోపాలపట్నం, పెందుర్తి, గాజువాక ఇలా ఆరు ప్రాంతాల్లో వరుస దొంగతనానికి పాల్పడిన యువకుడిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించినట్లు వెస్ట్ సబ్ డివిజన్ క్రైమ్ ఇంచార్జ్ ఏసిపి అన్నేపు నరసింహ మూర్తి తెలిపారు. బుచ్చిరాజుపాలెం , గణేష్ నగర్ ప్రాంతానికి చెందిన రేగిడి కళావతి ఆమె భర్త రేగిడి హరిబాబు , ఆమె సోదరి కుమారుడు కే పవన్ తో కలిసి అదే ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. ఇదిలా ఉండగా ఈనెల 7న ఆమె భర్త, సోదరి కుమారుడు విధులకు వెళ్లడంతో ఉదయం 8 గంటల సమయంలో ఆమె కుమార్తె లక్ష్మీ నీ స్కూల్ కు తీసుకొని వెళ్లి సాయంత్రం 5 గంటలకు ఇంటికి తిరిగి వచ్చింది. ఈ క్రమంలో ఇంట్లో తలుపులు తెరుచుకొని ఉండడంతో ఆమె ఇంట్లోకి వెళ్లి చూసింది. బీరువా లో సామగ్రి చిందర వందరగా పడి ఉండడంతో దొంగతనం జరిగినట్లు గుర్తించి వెంటనే ఎయిర్ పోర్టు క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు టీంలుగా ఏర్పడి సాంకేతిక పరిజ్ఞానంతో రోజుల వ్యవధిలోనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు బుచ్చంపేట, సాలూరు మండలం, విజయనగరం జిల్లా కు చెందిన మరడ అరవిందు ( 21 ) గా గుర్తించారు. అతడి వద్ద సుమారు పది లక్షల విలువగల 500 గ్రాముల వెండి వస్తువులు, 60 గ్రాముల బంగారు వస్తువులతో పాటుగా ఒక ద్విచక్ర వాహనం, ల్యాప్టాప్, ఒక సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు గతంలో విజయనగరం జిల్లా లో దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించామన్నారు. అతడి నేర ప్రవృత్తి పై విచారణ చేపట్టామని పేర్కొన్నారు. కేసులో ప్రతిభ కనబరిచిన వెస్ట్ సబ్ డివిజన్ క్రైమ్ సీఐ చంద్రమౌళి, ఎయిర్ పోర్టు క్రైమ్ ఎస్ ఐ రవి కిషోర్, గోపాలపట్నం హెడ్ కానిస్టేబుల్ జి. త్రిమూర్తులు లను అభినందించారు.

# మేయర్ ఆగ్రహం

**ఒకటి తరువాయి**

**విశాఖపట్నం , మార్చి 13 ( మనం న్యూస్ ) :** జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ చివరి సమావేశం శుక్రవారం వాడీవేడిగా జరిగింది. మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశమైన కమిటీ సభ్యులు ప్రధాన అజెండాలోని 193 అంశాలతోపాటు టేబుల్ అజెండాగా తీసుకొచ్చిన 101 అంశాలపై చర్చించారు. టేబుల్ అజెండాలో ఒక అంశం మినహా మిగిలిన వాటన్నింటినీ ఆమోదించారు. కూర్మన్నపాలెంలో మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ నిర్మించిన ఎంవీవీ-ఎంకే పార్క్ అపార్టుమెంట్‌కు తాగునీటి సరఫరా నిమిత్తం పైప్‌లైన్ వేసే అంశాన్ని గతంలో జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశం అజెండాలో చేర్చగా, నిర్మాణంలో భారీగా అక్రమాలు జరిగాయని, జీవీఎంసీకి చెల్లించాల్సిన ఫీజులు రూ.లక్షల్లో ఎగ్గొట్టినప్పటికీ ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇచ్చారని సభ్యులు ఆరోపించడంతో అప్పట్లో వాయిదా వేశారు. అదే అంశాన్ని తాజాగా జరిగిన స్టాండింగ్ కమిటీ అజెండాలో చేర్చడంతో మేయర్ పీలా శ్రీనివాసరావు అధికారులపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేశారు. ఓపెన్ స్పేస్ చార్జీల కింద జీవీఎంసీకి వన్ను కట్టించకపోవడంలో ఆంతర్యమేమిటని అధికారులను ప్రశ్నించారు. ఆ భవన నిర్మాణంలో 50 సెంట్లు ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని తెలిసినా, అధికారులు ఇంతవరకూ ఎందుకు చర్యలు తీసుకోలేదని టౌన్‌ప్లానింగ్ డీసీపీ హరిదాసుని ప్రశ్నించారు. దీనిపై చీఫ్ సిటీప్లానర్ వచ్చి సమాధానం చెప్పాలని, అంతవరకు ఆమోదించేది లేదని మేయర్ స్పష్టంచేశారు. అనంతరం అపార్టుమెంట్‌లో నివాసం ఉంటున్నవారు తాగునీటికోసం ఇబ్బంది పడుతున్నారని కమిటీ సభ్యులు వివరించడంతో పైప్‌లైన్ నిర్మాణానికి ఆమోదం తెలుపుతున్నామని మేయర్ ప్రకటించారు. అయితే ఆ భవన నిర్మాణానికి అనుమతులు, ప్రభుత్వ భూమి కబ్జా, జీవీఎంసీకి చెల్లించాల్సిన పన్ను బకాయిలు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ వంటి అంశాలపై సీబీఐతో విచారణ జరిపించాలని కోరుతూ లేఖ రాయాలని అధికారులను ఆదేశించారు. గాజువాక 76వ వార్డు పరిధిలో ఉన్న గార్బేజ్ ట్రాన్స్‌ఫర్‌స్టేషన్ (జీటీఎస్)లో యంత్రాల మరమ్మత్తులకు రూ.49 లక్షలు వెచ్చించేందుకు మెకానికల్ విభాగం అధికారులు ప్రతిపాదించడంపై కమిటీ సభ్యుడు రాపర్తి త్రివేణీవరప్రసాద్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. జీటీఎస్ నిర్వహణ బాధ్యతలను 'రాసా'కు జీవీఎంసీ అప్పగించిందని, ఆ సంస్థే మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆ సంస్థ డీజిల్‌ను పక్కదారి పట్టించడంతో సుమారు రూ.50 లక్షలు రికవరీ చేయాలని అధికారులు నిర్ణయించారని, ఇంతవరకూ ఆ పని చేయకపోవడానికి కారణం తెలపాలని పట్టుబట్టారు. దీనికి మెకానికల్ విభాగం అధికారులు సమాధానం చెప్పకపోవడంతో మేయర్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేశారు. జీవీఎంసీ నిధులను దుర్వినియోగం చేసిన ఆ సంస్థ నుంచి నిధులు రాబట్టకపోగా, తిరిగి టెండర్లు కట్టబెట్టడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. జీటీఎస్ రిపేరు ప్రతిపాదనను వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. జీవీఎంసీలో ఉద్యోగం చేస్తూ మృతిచెందిన ముగ్గురు ప్రజారోగ్య విభాగం ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల కింద జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలు కల్పించే అంశాన్ని 2024లో జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశం వాయిదా వేస్తే...ఇంతవరకు దాచిపెట్టి ఇప్పుడు అజెండాలో చేర్చడంపై కమిటీ సభ్యులు, మేయర్ అధికారులను నిలదీశారు. అధికారులు సరిగా వివరణ ఇవ్వలేకపోవడంతో ఆయా అంశాలను వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. కొంతసేపటి తర్వాత మేయర్‌ను ఏడీసీ సత్యవేణి వచ్చి అధికారులు సీఐఐ సదస్సు, యోగాంధ్ర, విశాఖ ఉత్సవ్, ఐఎఫ్ఆర్ వంటి కార్యక్రమాల్లో బిజీగా ఉండిపోవడంతో జాప్యం జరిగిందని వివరించడంతో ఆయా అంశాలను ఆమోదిస్తున్నట్టు ప్రకటించారు. యోగాంధ్ర సమయంలో ఏర్పాటుచేసిన 200 టాయిలెట్లకు దాదాపు రూ.1.5 కోట్లు చెల్లించే ప్రతిపాదనను గతంలో వాయిదా వేయగా, ఇప్పుడు మళ్లీ అజెండాలో చేర్చారు. దీనిపై మేయర్‌తోపాటు కమిటీ సభ్యులు కూడా అభ్యంతరం తెలపగా, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఐ.నరేష్‌కుమార్ వివరణ ఇస్తూ ఒక్కో టాయిలెట్‌ను గుంటూరు, విజయవాడ నుంచి తీసుకువచ్చారని, ఒకరోజు వాడినప్పటికీ ఐదు రోజులు అద్దె ఇవ్వాల్సి ఉంటుంది కాబట్టి అంతమొత్తం లెక్కించామన్నారు. దీనికి కమిటీ సభ్యులు సంతృప్తిచెందడంతో ఆమోదించారు. యోగాంధ్ర సమయంలో ప్రధాని నరేంద్రమోదీ నగరానికి వచ్చినప్పుడు ఏయూ ఇంజనీరింగ్ మైదానంలో హెలీప్యాడ్ వద్ద కరినరాళ్ల తొలగింపునకు సుమారు రూ.14 లక్షల బిల్లు చెల్లింపు అంశాన్ని గతంలో వాయిదా వేసిన కమిటీ సభ్యులు ఇప్పుడు వాటికి ఆమోదం తెలిపారు. కార్పొరేటర్ల పదవీకాలం ఈనెల 17తో ముగుస్తున్నందున వారికి వీడ్కోలు తెలిపే కార్యక్రమం నిర్వహణకు కమిటీ ఆమోదం తెలిపింది. బీచ్‌రోడ్డులోని తృప్తి క్యాంటీన్ కోసం ఏర్పాటుచేసిన కంటెయినర్‌కు బేస్‌మెంట్ నిర్మాణానికి రూ.4.7 లక్షలు ఖర్చుచేసిన అంశంపై మొదట్లో కమిటీ సభ్యులు వాయిదావేయగా, తర్వాత ఆ అంశాన్ని ఆమోదిస్తున్నట్టు ప్రకటించడం ఆశ్చర్యం కలిగించింది. ఈ సమావేశంలో జీవీఎంసీలోని వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# సింహగిరిపై డిజిటల్ విప్లవం

**ఒకటి తరువాయి**

**సింహాచలం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ), మార్చి 13 :** శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల సౌకర్యార్థం సింహగిరిపై ఒక విప్లవాత్మక మార్పు చోటుచేసుకుంది. గంటల తరబడి క్యూ లైన్లలో వేచి చూసే అవసరం లేకుండా, అత్యాధునిక సాంకేతికతతో భక్తులకు దర్శన టికెట్లను మరింత సులభతరం చేస్తూ "కియోస్క్ సెల్ఫ్ సర్వీస్" యంత్రాలను దేవస్థానం అందుబాటులోకి తెచ్చింది.టికెట్ కౌంటర్ల వద్ద గంటల తరబడి వేచి ఉండాల్సిన అవసరం లేకుండా, భక్తులు నేరుగా ఈ యంత్రాల ద్వారా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి క్షణాల్లో దర్శన టికెట్లు పొందవచ్చు. సామాజిక బాధ్యతలో భాగంగా కరూర్ వైశ్యా బ్యాంక్ వారు ఈ అత్యాధునిక మెషిన్లను దేవస్థానానికి విరాళంగా అందించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, కొండపైన గల బస్టాండ్, పి ఆర్ ఓ కార్యాలయం ఆవరణలో ఈ కియోస్క్ సెంటర్లను అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా ఈఓ జె. వెంకట్రావు మాట్లాడుతూ.. "సాంకేతికతను వినియోగించుకుని భక్తులకు ఒత్తిడి లేని, ప్రశాంతమైన దర్శన భాగ్యాన్ని కల్పించడమే మా లక్ష్యం. భవిష్యత్తులో భక్తుల సౌకర్యార్థం మరిన్ని వినూత్న డిజిటల్ సేవలను అందుబాటులోకి తెస్తాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరూర్ వైశ్యా బ్యాంక్ ఉన్నతాధికారులు మురళీకృష్ణ ఎన్.డివిజనల్ మేనేజర్, మూర్తి హెచ్.ఎస్.ఎం.వి.ఆర్.సీనియర్ మేనేజర్, పాల్గొన్నారు:దేవస్థానం ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వర్రావు .డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామరాజు ఇతర ఆలయ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.భక్తుల సమయాన్ని ఆదా చేస్తూ, ప్రశాంతమైన దర్శన భాగ్యాన్ని కల్పించడమే మా లక్ష్యం. సాంకేతికతను జోడించి స్వామివారి సేవలను మరింత చేరువ చేస్తున్నామన్నారు,సింహగిరికి విచ్చేసే భక్తులు ఈ డిజిటల్ సదుపాయాన్ని వినియోగించుకుని త్వరితగతిన స్వామివారి దర్శనం చేసుకోవాలని దేవస్థానం అధికారులు కోరుతున్నారు.

# వసతి గృహ విద్యార్థినీల పరిస్థితి దారుణం!?

**- 120 మందికి ఒకే గది! ఒకే బాత్రూం?**
**- సంబంధిత శాఖ పట్టించుకోకపోతే ఎలా!?**
**- బిజెపి మహిళా మోర్చా**
**స్టేట్ కన్వీనర్ మండల సంతోషి సుబ్బలక్ష్మి**




**అనకాపల్లి / చీడికాడ , మార్చి 13 ( మనం న్యూస్ ) :** నిధులు వస్తున్నాయి ఖర్చు పెడుతున్నాము అనే ధోరణి ఏ లక్ష్యంతో పని చేస్తున్నామో ఆ లక్ష్యాన్ని అమలు చేసే విధంగా ప్రతి అధికారి కృషి చేయాలని అప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని బిజెపి మహిళా మోర్చా స్టేట్ కన్వీనర్, ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జ్ మండల సంతోషి సుబ్బలక్ష్మి అన్నారు. శుక్రవారం ఆమె చీడికాడ బీసీ బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. ఒకే హాలులో 120 మంది బాలికలు ఉంటూ, ఒకే బాత్రూం వినియోగిస్తున్న సంబంధిత శాఖ అధికారులు ఎందుకు స్పందించలేదు అర్థం కావడం లేదన్నారు. ఏళ్ల తరబడి అద్దె భవనంలో కొనసాగుతున్న సొంత భవన నిర్మాణం పై దృష్టి సారించకుండా విడిచిపెట్టి నిధులు వస్తున్నాయి ఖర్చు పెడుతున్నాం మన విధులు నిర్వహిస్తున్నాం అనుకుంటే బాలికల భవిష్యత్తు నాశనమవుతుందన్నారు. ప్రతి అధికారి అంకితభావంతో పనిచేసినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరడమే కాకుండా ప్రజలకు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందుతాయన్నారు. బీసీ బాలికల వసతి గృహంలో



ప్రభుత్వం ఇస్తున్న నిధులను ఖర్చుపెట్టి పిల్లలకు పూర్తిస్థాయిలో మెనూ అమలుపరిచి భోజనం పెట్టాల్సింది పోయి వారి పొట్ట కొట్టి నిర్వాహకులు జేబులో నింపుకుంటుంటే పిల్లల పరిస్థితి ఏంటని ఆమె ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో నిర్లక్ష్యం ఉంటే ఉన్నతాధికారులు స్పందించి పరిష్కరించాల్సింది పోయి అవకతవకలకు పాల్పడే వారికే సహకరిస్తున్నట్లు అర్థమవుతుందన్నారు. ఇన్నేళ్లుగా అద్దె భవనంలో కొనసాగుతున్న సొంతగూడు ఏర్పాటు చేయకపోవడం దారుణం అన్నారు.

అనంతరం ఆమె ఉన్నత పాఠశాలకు వెళ్లి వసతిగృహంలో గల బాలికలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. త్వరలో సమస్యల పరిష్కారానికి గాను అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ దృష్టిలో పెట్టి పరిష్కరిస్తామన్నారు. వసతి గృహ భవన నిర్మాణానికి మాడుగుల ఎమ్మెల్యే 40 లక్షల మంజూరు చేయడం అభినందనీయమని ఆ నిధులు చాలనిపక్షంలో నిధులు పెంచి సకల సౌకర్యాలతో వసతి గృహం ఉండేలా నిర్మించేందుకు సీఎం రమేష్ ను కోరుతాం అన్నారు. కూటమి ప్రభుత్వం ద్వారా సమస్య వస్తే తక్షణమే స్పందించి పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వసతి గృహాల్లో సమస్యలు తాండవిస్తున్నట్లు కనిపిస్తున్నాయని ఈ సమస్యలు తాండవించడానికి కారకులు ఎవరో గుర్తించి వారిపై చర్యలు తీసుకునే విధంగా ఎంపీ ని కోరుతామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు, బిజెపి మండల శాఖ అధ్యక్షుడు బాలకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన మహిళా జన సున్వాయి వినతుల స్వీకరణ

**విశాఖపట్నం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ) , మార్చి 13 :** విశాఖపట్నం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం మహిళా జన సున్వాయి వినతుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభించారు. బాధిత మహిళల నుంచి వినతులు స్వీకరిస్తూ విచారణ చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్పర్సన్ రాయపాటి శైలజ భాగస్వామ్యమైన స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పీడీ రామలక్ష్మి, అనకాపల్లి పీడీ సూర్యలక్ష్మి, ఏసీపీలు నరసింహమూర్తి, లక్ష్మణ మూర్తి, చిట్టిబాబు, శ్రావణి (అనకాపల్లి), విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి జిల్లాలకు చెందిన లీగల్ సర్వీసెస్, ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.

## డెంటల్ క్లినిక్ ప్రారంభించిన పల్లా

**గాజువాక , మార్చి 13 ( మనం న్యూస్ ) :** గాజువాక శాసనసభ్యులు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు 67వ వార్డు పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన డెంటల్ క్లినిక్‌ను ప్రారంభించారు. ప్రజలకు నాణ్యమైన ఆధునిక దంత వైద్య సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమని తెలిపారు. ప్రాంతీయ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఈ క్లినిక్ ద్వారా సమయానుకూల చికిత్స, మెరుగైన వైద్య సదుపాయాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల ప్రజలది సాకారం మంత్రి కింజరాపు అచ్చెన్నది

**- 1202 కోట్ల రూపాయలతో నిధులు విడుదల**
**- టెక్కలి, నర్సన్నపేట దాహార్తి తీరనున్న వైనం**
**- జల్ జీవన్ మిషన్ తాగునీటి కష్టాలకు చెక్**

**నిమ్మాడ ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ) మార్చి 13 :** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సంకల్పంలో భాగంగా టెక్కలి, నర్సన్నపేట నియోజకవర్గాల ప్రజల దాహార్తి తీర్చేందుకు జల్ జీవన్ మిషన్ నిధులు మంజూరు కావడం నిజంగానే ఈ ప్రాంత వాసులకు శుభవార్త. 1202 కోట్ల రూపాయలతో రెండు నియోజకవర్గాలకూ శుద్ధమయిన జలం అందించేందుకు సంబంధిత నిధుల విడుదలకు ఇవాళ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో ఎన్నికల నాడు ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి సుదీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న తాగునీటి సమస్యకు తెరపడింది. ఇందుకు సంబంధించిన పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. మొత్తం 497 గ్రామాలకు సంబంధించి గొట్టా బ్యారేజ్ నుంచి తాగునీటిని అందించేందుకు చర్యలు చేపట్టనున్నారు. టెక్కలి నియోజకవర్గ ప్రాంత ప్రజలకు రోజుకు 42 మిలియన్ లీటర్లు అందించడమే లక్ష్యంగా సంబంధిత జల్ జీవన్ మిషన్ అన్నది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంలో భాగంగా పని చేయనుంది. ఈ పథకంలో భాగంగా 12 బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల ద్వారా సమస్య పరిష్కారం కానుంది. దీంతో నియోజకవర్గ వాసులు ఆనందం వ్యక్తం చేశారు. వాస్తవానికి గత ప్రభుత్వంలో పూర్తి నిర్లక్ష్యానికి గురైన సంబంధిత జల్ జీవన్ మిషన్ పనులు. ఇప్పుడు మంత్రి అచ్చెన్నాయుడు సుదీర్ఘ కాలంగా చేసిన కృషి ఫలితంగా ఊపందుకోనున్నాయి. ఈ. నేపథ్యంలో ప్రతి గ్రామానికి తాగునీరు అందించడం ముఖ్యంగా వేసవి వేళలలో ప్రజల దాహార్తి తీర్చడమే ప్రథమావధిగా తాను పనిచేస్తున్నానని మంత్రి అచ్చెన్న చెబుతున్నారు. ఈ విషయమై ఇంజినీరింగు అధికారులతో క్షేత్ర స్థాయి సిబ్బందితో నిరంతరం చర్చించారు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు. ప్రాజెక్టు కొలిక్కి తెచ్చేందుకు క్షేత్ర స్థాయిలో అవరోధాల తొలగింపునకు మంత్రి అచ్చెన్న కృషి సాగించారు. మంత్రి తీసుకున్న చొరవ కారణంగానే కేంద్రం న నుంచి నిధులు రావడం అందుకు రాష్ట్ర క్యాబినెట్ లోఆమోదం రావడం చకచకా జరిగిపోవడంతో ఇప్పుడిక పనులు ప్రారంభం కావడమే తరువాయి. అందుకు తగ్గ ప్రణాళికలు సైతం మంత్రి అచ్చెన్న సిద్ధం చేశారు. సత్వరం పనులు ప్రారంభించి తక్కువ సమయంలో పనులు పూర్తి చేసి నిర్దేశిత లక్ష్యాలు చేరుకోవాలని మంత్రి అచ్చెన్న ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వేసవి రాకమునుపే జల్ జీవన్ మిషన్ పనులు ప్రారంభించి, సత్వరమే వాటిని పూర్తి చేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలన్నది మంత్రి అచ్చెన్న యోచన. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఒప్పించి గ్రామాలకు ఎటువంటి తాగునీటి సమస్యా లేకుండా జల్ జీవన్ మిషన్ (కేంద్ర ప్రాయోజిత పథకం) ద్వారా నిధులు తీసుకుని వచ్చి ఎక్కడా ఎటువంటి జాప్యం తలెత్తకుండా పనులు చేయించాలని మంత్రి అచ్చెన్న భావిస్తున్నారు.

## కష్టపడి కాదు ఇష్టపడి చదవాలి

**చదువే భవిష్యత్తుకు పునాది : పరవాడ మహేష్**



**అనకాపల్లి / చీడికాడ , మార్చి 13 ( మనం న్యూస్ ) :** ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివే కన్నా ఇష్టపడి చదివితే వారి భవిష్యత్తు బంగారు బాట అవుతుందని వైసిపి గ్రామ శాఖ అధ్యక్షుడు పరవాడ మహేష్ అన్నారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు చీడికాడ వైఎస్ఆర్సిపి పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పరవాడ మహేష్ ఆర్థిక సహాయంతో శుక్రవారం పరీక్ష రాసేందుకు అట్టలు పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16 న సోమవారం నుండి జరగబోయే 10వ తరగతి పరీక్షలకు గాను విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్లాంక్ , పెన్స్ , స్కేల్, పెన్సిల్, ఎరేజర్, విద్యార్థులకు అవసరమైన వస్తువులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొంజు బాబు, తోటి ఉపాధ్యాయులు మాధవి, చిన్నమ్మలు, స్కూల్ చైర్మన్ బొడ్డు దుర్గ సమక్షంలో పంపిణీ చేసామన్నారు. ప్రతి విద్యార్థి తన భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు కృషి చేయాలని అందుకు విద్య మూల ఆధారంగా మారుతుంది అన్నారు. సుమారు మరో 10 సంవత్సరాలు కష్టపడి చదివితే ఉద్యోగాలు సాధించగలరని. 10 సంవత్సరాలు సుఖపడితే 60 సంవత్సరాలు కష్టపడాలని, అదే 10 సంవత్సరాలు కష్టపడితే 60 సంవత్సరాలు హాయిగా జీవించవచ్చని ఆయన అభిప్రాయం వ్యక్త పరిచారు. కావున ప్రతి విద్యార్థి కష్టపడి చదివి మంచి మార్కులు సాధించుకోవాలని ఆయన సూచించారు.



# టెన్త్ విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

**గొలుగొండ , మార్చి 13 ( మనం న్యూస్ ) :** గొలుగొండ మండలంలో జోగంపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 16వ తేదీ నుండి జరుగుతున్న పబ్లిక్ పరీక్షలకు ప్లాంక్,స్కేల్, పెన్, పెన్సిల్,ఎరేజర్, పరీక్ష సామాగ్రిని పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన జోసా గ్రూప్ ద్వారా విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ గుడివాడ మురళి, ప్రధానోపాధ్యాయులు నాగభూషణం, ఉపాధ్యాయులు హాల్ టికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ మురళి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మంచి మార్కులు తెచ్చుకోవాలని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

# ఆరిలోవ అడవిలో వాహన తనిఖీలు



**గొలుగొండ , మార్చి 13 ( మనం న్యూస్ ) :** గొలుగొండ మండలం లో డీఎస్పీ శ్రీనివాసరావు, సి ఐ రేవతమ్మ ఆదేశాలమేరకు గొలుగొండ ఎస్ఐ రామారావు ఆధ్వర్యంలో ఆరిలోవ అడవి ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహించారు. పోలీసులు భారీ సంఖ్యలో మోటారు సైకిళ్లను, కార్లను ఆపించి డ్రంక్ అండ్ డ్రైవ్,డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు, ఇన్సూరెన్స్, హెల్మెట్,తదితర వివరాలను జాగ్రత్తగా పరిశీలించారు. ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచేందుకు పోలీసులు కట్టుదిట్టమైన తనిఖీలు చేశారు. పోలీసుల చర్యల వివరాలు నిబంధనలను పాటించని వాహనదారులకు జాగ్రత్తలు సూచించారు. కొంతమంది వాహనదారులకు జరిమన విధించారు. .ప్రజల భద్రత కోసం తరచుగా ఇలాంటి తనిఖీలు నిర్వహిస్తామని ఎస్ఐ రామా రావు తెలిపారు. ఈ తనిఖీల వల్ల ప్రజల్లో నిబద్ధత పెరిగే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## వాడుక భాషకు వన్నె తెచ్చిన కవయిత్రి మొల్లమాంబ : అదనపు ఎస్పీ పి.సౌమ్యలత

**విజయనగరం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ) , మార్చి 13 :** కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతిని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ పి.సౌమ్యలత ముఖ్య అతిథిగా హాజరై, కవయిత్రి మొల్లమాంబ చిత్ర పటానికి పూలమాల వేసి, పుష్పాలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ పి.సౌమ్యలత మాట్లాడుతూ -16వ శతాబ్దానికి చెందిన ఆతుకూరి మొల్లమాంబ తెలుగు కవయిత్రిగా కీర్తి గడించారన్నారు. వాఙ్మయ మూలాలు ఆధారంగా కవయిత్రి స్వతంత్ర భావాలు కలిగిన వ్యక్తని, ఆమె సరళమైన వాడుక భాషలో సామాన్యులకు కూడా అర్థమయ్యే శైలిలో రచనలు చేసారన్నారు. సంస్కృత భాషలోని రామాయణాన్ని ప్రప్రథమంగా తెలుగులోకి అనువదించి మహిళగా మొల్లమాంబ ఘనత వహించారన్నారు. మొల్లమాంబ రచించిన మొల్ల రామాయణంలో ఆరు కాండాలు, 871 పద్యాలు ఉండగా, వీటిని కవయిత్రి మొల్లమాంబ కేవలం 5 రోజుల్లోనే రాసినట్లుగా ప్రతీతి చెందారన్నారు. అటువంటి మహనీయురాలైన కవయిత్రి మొల్లమాంబను ఆమె జయంతి రోజున స్మరించుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని అదనపు ఎస్పీ పి.సౌమ్యలత అన్నారు. ఈ సందర్భంగా మొల్లమాంబ చిత్ర పటానికి పోలీసు అధికారులు పూలమాలలు వేసి, పుష్పాలు సమర్పించి, నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి సిఐ కే.కుమార స్వామి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఎన్.గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, పలువురు ఎస్ఐలు, ఆర్.ఎస్.ఐ.లు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది పాల్గొని, మొల్లమాంబ చిత్రపటానికి పుష్పాలు సమర్పించి,నివాళులు అర్పించారు.

# పాలవలస ఘటనపై పోలీసుల స్పష్టత..!!

**- హత్య ప్రయత్నం కాదు**
**- ఫోరెన్సిక్ నిపుణుల నివేదిక**



**ఆనందపురం , మార్చి 13 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం ఎగువ పాలవలస గ్రామంలో యువకుడు తాడివాడ సాయి (22) తీవ్రంగా గాయపడిన ఘటనపై గత కొన్ని రోజులుగా నెలకొన్న అనుమానాలకు ఎట్టకేలకు పోలీసులు స్పష్టత ఇచ్చారు. ఈ ఘటన హత్యాయత్నం కాదని, ప్రమాదవశాత్తు పడిపోవడం వల్లే యువకుడికి గాయాలు జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ విషయాన్ని ఆనందపురం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసీపీ అప్పలరాజు వివరించారు. ఘటనపై అన్ని కోణాల్లో సమగ్రంగా దర్యాప్తు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. సంఘటనా స్థలాన్ని హైదరాబాద్, విజయవాడకు చెందిన ఫోరెన్సిక్ ఎవిడెన్స్ రెస్పాన్స్ బృందం, విశాఖపట్నం ప్రాంతీయ ఫోరెన్సిక్ ప్రయోగశాల నిపుణులు, అలాగే ఆంధ్ర విశ్వవిద్యాలయ వైద్య నిపుణులు కలిసి పరిశీలించినట్లు పేర్కొన్నారు. ఘటన జరిగిన ప్రదేశాన్ని ఫోరెన్సిక్ నిపుణులు పూర్తిగా పరిశీలించి అక్కడి పరిస్థితులను సాంకేతికంగా విశ్లేషించినట్లు తెలిపారు. సంఘటనా స్థలంలో



లభించిన ఆధారాలను సేకరించి పరీక్షించిన తర్వాత వారి నివేదికల ప్రకారం యువకుడిపై ఎటువంటి హత్యాయత్నం జరిగినట్లు ఆధారాలు లభించలేదని స్పష్టం చేసినట్లు ఏసీపీ తెలిపారు. ప్రమాదవశాత్తు మేడ మీద నుండి కిందపడిపోవడం వల్లే యువకుడికి గాయాలు సంభవించినట్లు ఫోరెన్సిక్ నివేదికలు పేర్కొన్నాయని వివరించారు. ఈ ఘటనపై కొన్ని రోజులుగా కొనసాగుతున్న దర్యాప్తును ఏసీపీ అప్పలరాజు, ఆనందపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వాసునాయుడు పర్యవేక్షిస్తున్న విషయం తెలిసిందే. ప్రారంభంలో ఈ ఘటనపై హత్యాయత్నం జరిగిందనే అనుమానాలు వ్యక్తమైనప్పటికీ, వివిధ కోణాల్లో విచారణ జరిపిన తర్వాత ఇది ప్రమాదవశాత్తు జరిగిన ఘటనగా నిర్ధారణకు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. ఇటీవల పాలవలస గ్రామంలో యువకుడు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండటంతో స్థానికంగా కలకలం రేగింది. ఈ నేపథ్యంలో విశాఖ సిపి శంఖ భ్రత భాగ్చి ఆదేశాల మేరకు పోలీసులు ఘటనపై ప్రత్యేక దృష్టి సారించి ఫోరెన్సిక్ నిపుణులు, వైద్య నిపుణులతో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.వారి నివేదికలు ఆధారంగా ఘటనపై ఉన్న అనుమానాలకు తెరపడినట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు వదంతులను నమ్మకుండా అధికారుల ద్వారా వెల్లడైన సమాచారం మీదనే విశ్వాసం ఉంచాలని పోలీసులు సూచించారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు అనంతరం స్పష్టత వచ్చినట్లు ఏసీపీ అప్పలరాజు వెల్లడించారు.

# క్వారీల వల్ల పంటలు బూడిద పాలు

**రోలుగుంట , మార్చి 13 ( మనం న్యూస్ ) :** రోలుగుంట మండలంలో నల్లరాయి క్వారీలు బూడిద వల్ల పంటలు పై పడి రైతులు నష్టపోతున్నారని రైతులు బండారి కోటి నాని తెలిపారు నష్టానికి సంబంధించిన పరిస్థితులపై మాట్లాడుతూ మండల కేంద్రం వద్ద వడ్డాది నుంచి నర్సీపట్నం ఆర్ఎంబి రోడ్డు ఆనుకుని నిండిగుండా వద్ద నల్లరాయి స్టోన్ క్రషర్ వద్ద బాధితులు ఆందోళన చేపట్టారు నల్లరాయి క్వారీలు వెంటనే మూయించాలని పంటలను సురక్షించే బాధ్యత అధికారులు తీసుకోవాలని నష్టపోయిన పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలని నిరసన తెలిపారు నిండుగొండ సర్వే నంబరు 221 లో వందలాది ఎకరాలు భూ విస్తరణ లో రైతులు పంటలు సాగేసుకుంటున్నారు పంట భూమి సమీపంలో మద్దాల అప్పలనాయుడు సాదిక్ సూర్య నారాయణ క్వారీలు స్టోన్ క్రషర్ క్వారీలు నిర్వహిస్తున్నారు వీటి నుంచి వచ్చే బూడిద వల్ల మినుములు వరి పెసలు అరటి సెట్లు జీడి తోటలో మామిడి చెట్టు పూతలో వివిధ పంటలు





నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు క్వారీ యాజమాన్యాన్ని తమ గోల వినిపించిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన చెందారు క్వారీ నిర్వాహకులు సిండికేట్లు గా ఏర్పడి శ్రామికుల కష్టాన్ని దోచుకుని అధిక రేట్లకు విక్రయాలు చేసుకుంటున్నారని వాపోయారు అలాగే మా పంటలకు నష్టం కలిగించే మమ్మల్ని రోడ్డున పడేశారని ఆరోపించారు మా బతుకులు రోడ్డున పడేసినా క్వారీ యాజమాన్యాలు పై అధికారులు వెంటనే స్పందించాలని లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని సంఘాలు ప్రజలు మద్దతు కోరుతామని తెలిపారుఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు

# ఉగాది పర్వదినాన శివపార్వతుల విగ్రహ ప్రతిష్ట



**- 1000 వ విగ్రహాలుగా జి.మాడుగులకు అంకితం**
**- ఆలయ ధర్మకర్త సాయిరాం స్వామీజీ.**

**జి మాడుగుల , మార్చి 13 ( మనం న్యూస్ ) :** మండల కేంద్రం గాంధీనగర్ శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ ధర్మకర్త భీమిలి సద్గురు సాయి సేవాశ్రమం నిర్వాహకులు సాయిరాం స్వామీజీ ఆధ్వర్యంలో ఈ నెల 19న ఉగాది పర్వదినం శివపార్వతుల 20 అడుగుల ఎత్తు గల విగ్రహాలను ప్రతిష్ఠ కార్యక్రమం సన్నహాలు జరుగుతున్నాయి. గాంధీనగర్ శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వెనుక శ్రీ ఆది పురుష శివాలయం ప్రాంగణంలో విగ్రహాలను సిద్ధం చేశారు. ఇందులో భాగంగా ప్రతిష్ఠ కార్యక్రమం ఉత్సవ వాల్ పోస్టర్ ని సాయిరాం స్వామి మత్స్యరాజు ఆవిష్కరించారు. ఇందులో భాగంగా స్వామీజీ మాట్లాడుతూ ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ ఒడిస్సా తో పాటు మన్య ప్రాంతంలోని అనేక గ్రామాలకు వివిధ దేవతా విగ్రహాలను పంపిణీ చేయడం జరిగిందని అలాగే కొన్ని గ్రామాలలో ఆలయాలను నిర్మించడం జరిగిందని గత నాలుగు ఏళ్ల క్రితం జి.మాడుగుల పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం 900 అని ఉగాది పర్వదినాన ప్రతిష్టించే శివపార్వతుల తో వెయ్యి విగ్రహాలను పూర్తవడం జరుగుతుందని అన్నారు. అలాగే సంవత్సరం పాటు నిర్మాణం జరిగిన విగ్రహాల నిర్వహణ ధూప దీప నైవేద్యాల కోసం పూజా సామాగ్రి మొత్తంగా అందించడం జరిగిందని ఇలా దైవ కార్యక్రమాలు నా జీవిత ఆశయమని ఆశా భావం వ్యక్తం చేశారు. హిందూ సమ్మేళనం లో భాగంగా ప్రతి ఒక్కరూ హిందూ మతాన్ని గౌరవించి ప్రతి ఒక్కరూ సుభిక్షంగా ఉండి ఆయురారోగ్యాలుగా ఉండాలని ఆకాంక్షించారు. ఉగాది రోజు కొత్త సంవత్సరం నాడు జరిగే కార్యక్రమం ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు ఎం మత్స్యరాజు, అప్పలరాజు భక్తులు పాల్గొన్నారు.

# బీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే గంటా



**ఆనందపురం , మార్చి 13 ( మనం న్యూస్ ) :** కష్టాల్లో ఉన్న కార్యకర్తలను ఆదుకోవడంలో తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ఒక కుటుంబంలా అండగా ఉంటుందని భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు పునరుద్ఘాటించారు. ఆనందపురం మండలం, వెల్లంకి గ్రామ పంచాయతీ బొద్దపాలెం గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త లక్ష్మణ రెడ్డి ఇటీవల అకాల మరణం చెందారు. వారి కుటుంబ పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రత్యేక చొరవ తీసుకుని పార్టీ తరపున మంజూరైన రూ. 5 లక్షల ప్రమాద బీమా చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. లక్ష్మణ రెడ్డి పార్టీ కోసం చేసిన సేవలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్మరించుకున్నారు. వారి మరణం పార్టీకి తీరని లోటని, వారి కుటుంబం రోడ్డున పడకుండా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన కార్యకర్తల సంక్షేమ నిధి నుండి ఈ ఆర్థిక సాయం అందించడం జరిగిందని తెలిపారు. బీమా మొత్తాన్ని అందుకున్న లక్ష్మణ రెడ్డి భార్య అరుణ సాడి, తమ కష్టకాలంలో ఇంత త్వరగా స్పందించి సాయం అందించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మరియు పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆర్థిక సాయం తమ కుటుంబానికి పెద్ద భరోసానిచ్చిందని ఆవేదనతో పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో భీమిలి నియోజవర్గ నాయకులు చిక్కాల విజయ బాబు,మాజీ ఆనందపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాకర వెంకట రమణ,సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, మండల కార్యదర్శి సాడి ముత్యాల రెడ్డి,స్థానిక టిడిపి నాయకులు బూన రాజు ,యువనాయకులు కాకర సురేష్ కుమార్ ,కొమ్ము రాజు ,మురపాల లక్ష్మణ ,యర్రం శెట్టి అప్పలరాజు కేదారి కేదారి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల ఇంట్లో వెలసిన పాము పుట్టలకు నిత్య పూజలు

**చింతపల్లి , మార్చి 13 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం చవట పాడు గ్రామంలో సుమారు 50 నివాస గృహ లు వుండగా వాటిలో కొన్ని ఇళ్ళ ల్లో పాము పుట్టలు వెలిశాయి .గృహాల్లో వెలసిన పాము పుట్టల కు గ్రామస్తులు నిత్యం ఉదయం సాయంత్రం పూజలు నిర్వ హిస్తుంటారు. గ్రామానికి చెందిన వంతల గురు ఇంటిలో మూడు పుట్టలు వెలిశాయి ఈ మేరకు గురు మూలికలతో వ్యాధులు నయం చేస్తూ జీ వనోపాధి పొందుతున్నాడు. గ్రామానికి మొదటగా తన పెద్ద వారు వచ్చి గృహాన్ని నిర్మించుకున్నారని తదనంతరం పుట్టలు వెలిసాయని గురు తెలిపాడు అప్పటినుండి తాము కొన్ని రోజుల క్రిందట వరకు అదే ఇంట్లో నివసించే వారిమ ని తదనంతరం తన కుటుంభం పెద్దది కావడంతో వేరొక గృహాన్ని నిర్మించుకోవడం జరిగిందని తెలిపారు అయితే ప్రతీ రోజు పూజలు చేస్తామన్నారు. తాము పుట్టలు ఉన్న గృహంలో నివసించేటప్పుడు పాముతన శరీరంపై నుండి వెళ్ళేదని అలాగే అప్పుడప్పుడు గృహం





ముందు ఉండేదని తెలిపాడు అయితే దాని నుండి తమకు అప్పటినుండి ఇప్పటి వరకు ఏ హాని జరగలేదని గురు తెలిపాడు.అలాగే పండుగ పర్వదినా ల్లో పుట్టలోని నాగులకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. పుట్ట లోని నాగులు ఎప్పుడు ఎవిధమయిన హాని తలపెట్టవని తమగ్రామం సుభిక్షంగా ఉ ందంటే వాటి ఆశీస్సు లు గ్రామానికి ఉన్నట్లు తాము నమ్ముతున్నా మన్నారు. తమ ఇళ్లల్లో నే ఈ పుట్టలు పుట్టడం తాము అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

# బైక్ ను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు, ఇద్దరికీ తీవ్ర గాయాలు

**- ఆర్టీసీ డ్రైవర్ల నిర్లక్ష్యంతో తరచూ ప్రమాదాలు**





**చోడవరం , మార్చి 13 ( మనం న్యూస్ ) :** మండలంలోని నరసాపురం పెట్రోల్ బంకు జంక్షన్ వద్ద శుక్రవారం జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో చోడవరం నుండి విశాఖపట్నం వెళుతున్న 300 సి ఆర్.టి.సి బస్సు ఓ మోటార్ సైకిలిస్టును అతి బలం గా ఢీకొనడంతో భారీ ప్రమాదం చోటు చేసుకుంది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి... అడ్డూరు నుండి వెంకన్నపాలెం వైపు మోటారు సైకిల్ పై ప్రయాణిస్తున్న ఇద్దరినీ 300 సి ఆర్.టి.సి బస్సు నర్సాపురం జంక్షన్ వద్ద ఎదురుగా వస్తూ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ పై వస్తున్న మల్లంపాలెం కు చెందిన బి.వెంకటరమణ తో పాటు అతని స్నేహితుడు తీవ్ర గాయాల పాలయ్యారు. గాయపడిన వారి పరిస్థితి విషమంగా ఉండడంతో 108 వాహనంలో చోడవరంలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం తరలించారు. విషయం తెలుసుకున్న చోడవరం పోలీసులు ఆర్టీసీ బస్సును సీజ్ చేసి స్టేషన్ కు తరలించారు. బస్సు డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్టేషన్ సి.ఐ. పి. అప్పలరాజు తెలిపారు.

# ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ



**సింహాచలం , మార్చి 13 ( మనం న్యూస్ ) :** దాన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ మరియు సింహాచలం 98వ వార్డు బిజెపి నాయకులు వేమూరు మహేష్ ఆధ్వర్యం లో అడవివరం జిల్లా పరిషత్ హై స్కూల్ లో సోమవారం నుండి ప్రారంభమవుతున్న పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ ను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానో పాధ్యాయులు,పైడి రాజు , ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది, 98వ వార్డు బిజెపి జనరల్ సెక్రెటరీ తాళ్ళూరి శరత్ చంద్ర పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేశారు.

# వినతుల పరిష్కారం వేగవంతం చేయాలి



- సమస్యల పరిష్కారానికి అధికారుల చొరవ చూపించండి
- పిజిఆర్ఎస్ కు 77 అర్జీలు రెవెన్యూ క్లినిక్ కు 21 అర్జీలు
- ఇంచార్జ్, ఐటీడీఏ ప్రాజెక్టర్ అధికారి, వెంకటేశ్వరరావు, డిఆర్ వో పి. అంబేద్కర్

**పాడేరు , మార్చి 13 ( మనం న్యూస్ ) :** సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 77 అర్జీలు , రెవెన్యూ క్లినిక్ కు 21 వినతులు వచ్చాయి.ఇంచార్జి ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వెంకటేశ్వర్రావు,జిల్లా ఇంచార్జ్ డిఆర్ వో పి. అంబేద్కర్ , కెఆర్ఆర్ సిస్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నీలకంఠ రావు సంయుక్తంగా వివిధ మండలాల, గ్రామాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీదారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ సంబంధిత భూ సమస్యలను తక్షణమే పరిష్కరించుటకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నందు ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్ ని నిర్వహించడం జరుగుతుందని మండల రెవెన్యూ అధికారులు, డిప్యూటీ తాసిల్దారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సర్వేయర్లు,విలేజి రెవెన్యూ ఆఫీసర్లు సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉంటారని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ఫిర్యాదులను స్వీకరించడం, పరిష్కరించడం జరుగుతుందని కొన్ని రకాల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించడం, పరిష్కారం కానీ ఫిర్యాదులను ఎంత గడువు గడువులోగా పరిష్కరిస్తారో తెలియజేయడం జరుగుతుం దన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించు కోవాలి, అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయి నా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయ వచ్చున్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam. ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించ వచ్చున్నారు. ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో , జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ బి ఎస్ నంద్, జిల్లా భూగర్భ జల డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, పరిశ్రమల శాఖ అధికారి ఆర్.వి. రమణా రావు, లీడ్ బ్యాంకు మేనేజర్ మాతు నాయుడు, ఎన్ఎమ్ఐ అధికారి నాగేశ్వరావు, పలువురు తాహాసిల్దార్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# తొలి తెలుగు కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు నిర్వహణ



**శ్రీకాకుళం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ) , మార్చి 13 :** తెలుగు సాహిత్యానికి విశిష్టమైన సేవలు అందించిన తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మోల్లమాంబ (మొల్ల) జయంతి వేడుకలను జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె.వి. రమణ పాల్గొని మొల్ల చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. మొల్ల జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, ఆదేశాల మేరకు ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భ ంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో మొల్ల కవిత్వం ప్రత్యేక స్థానం సంపాదించిందని, ఆమె రచనలు తెలుగు భాషకు అమూల్యమైన సంపదగా నిలిచాయని తెలిపారు. ఆమె రచనలు అనాటి మహిళల్లో చైతన్యం, జాగృతి కలిగించడంలో కీలక పాత్ర పోషించాయని కొనియాడారు. ప్రతి ఒక్కరూ సాహిత్యంపై ఆసక్తి పెంపొందించుకుని గొప్ప వ్యక్తుల ఆదర్శాలను అనుసరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఓ గోపీనాథ్, సీఐ శ్రీనివాస రావు, ఆర్ఐ నర్సింగరావు తదితర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మధు ఎంపిక పట్ల లోగిస గణేష్ హర్షం



**ఆనందపురం , మార్చి 13 ( మనం న్యూస్ ) :** రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులుగా సీనియర్ పాత్రికేయుడు, పారిశ్రామిక విద్యాశాఖ-సమగ్ర శిక్ష మాస పత్రిక మనబడి వర్కింగ్ ఎడిటర్ చల్లా మధుసూదనరావు నియమితులవడం పట్ల ఫెడరేషన్ ఆఫ్ ఎక్స్పీరియన్స్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి లోగిస గణేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన చల్లా మధుసూ దనరావుకు అభినందనలు తెలియజేస్తూ, ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి బాలల హక్కుల పరిరక్షణలో విశేష సేవలు అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. జర్నలిజం రంగంలో సుదీర్ఘకాలంగా సేవలందిస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకు వచ్చిన మధుసూదనరావు అనేక సామాజిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొంటున్నారని లోగిస గణేష్ పేర్కొన్నారు. ముఖ్యంగా విద్య, బాలల సంక్షేమం, సామాజిక న్యాయం వంటి అంశాలపై ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని అన్నారు. అలాంటి వ్యక్తికి రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు దక్కడం గర్వకారణమన్నారు. చల్లా మధుసూదనరావు లాంటి అనుభవజ్ఞుడైన పాత్రికేయుడు ఈ పదవిలో ఉండటం వల్ల బాలల హక్కుల పరిరక్షణకు మరింత బలం చేకూరుతుందని లోగిస గణేష్ అభిప్రాయపడ్డారు . ఈ సందర్భంగా ఆయన చల్లా మధుసూదనరావు భవిష్యత్తులో మరింత ప్రజాసేవ చేయాలని గణేష్ ఆకాంక్షించారు.

# అవంతి "అవెన్సిస్ 2కె26" యువజనోత్సవాలలో ఉప్పొంగిన ఉత్సాహం



**తగరపువలస , మార్చి 13 ( మనం న్యూస్ ) :** అవంతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ( అటానమస్ ), తగరపువలస కళాశాలలో "అవెన్సిస్ 2కె26" పేరిట రెండు రోజులు పాటు జరగనున్న జాతీయ యువజనోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఈ కార్యక్రమాన్ని అవంతి విద్యా సంస్థల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మన రాష్ట్రంలో అవంతి కళాశాలలకు ఒక ప్రత్యేకత ఉంది, ఎటువంటి కార్యక్రమమైనా ముందుగా ప్రవేశపెట్టేది అవంతి విద్యాసంస్థలలోనే, అవంతి విద్యాసంస్థలు ఎప్పుడు ట్రెండ్ ఫాలో అవ్వదు, ట్రెండ్ సెట్ చేస్తుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద విద్యార్థులకు కూడా సాంకేతిక విద్యను అందించాలని ఉద్దేశంతో అవంతి విద్యా సంస్థలు ఎప్పుడు ముందుంటాయని రాబోయే రోజుల్లో అవంతి విశ్వవిద్యాలయముగా మార్చబోతున్నామని వివరించారు. విద్యార్థులను ఉద్దేశించి ముందుగా మీ తల్లిదండ్రులను ప్రేమించాలి, అలాగే చదువును ప్రేమించాలి, తరువాత చదువుకున్న విద్యాసంస్థను ప్రేమించాలి అలాగే మమ్మల్ని మీరు ప్రేమించాలని హితవు పలికారు. ప్రస్తుత ప్రపంచంలో సాంకేతికత పరిజ్ఞానం అంతా ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్ వైపు అడుగులు వేస్తుందని, మీరు కూడా ఆ రంగాలలో నైపుణ్యాన్ని సాధించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమములో మిస్టర్ జి. మురళీకృష్ణ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్ మాట్లాడుతూ మన భారతదేశం వికసిత్ భారత్ కార్యక్రమము అలాగే రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు ద్వారా అభివృద్ధి చేపడుతుందని, ప్రస్తుతం సమాజంలో మారుతున్న పరిస్థితులు బట్టి మీ ఆలోచనలు ఉండాలని, సూచనలు చేశారు. ప్రొఫెసర్ డా. జి. జయసుమ, రిజిస్ట్రార్ జె.ఎన్.టి.యు. గురజాడ, విజయనగరం వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా మన ప్రభుత్వం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని లక్ష్యంతో ముందుకెళ్తుందని, ప్రస్తుత సాంకేతికత అభివృద్ధి అంతా డ్రోన్ టెక్నాలజీ, మిషన్ లెర్నింగ్, ఆర్టిఫిషయల్ ఇంటలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్, పైతాన్, డేటా ఎనలిటిక్స్, ఫుల్ స్టాక్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు వలన చాలా ఉద్యోగ అవకాశాలు వున్నాయన్నారు. శ్రీధర్ కోసరాజు, ఎమ్.డి., నిమల్ సాఫ్ట్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మన రాష్ట్రానికి గూగుల్, డేటా సెంటర్లు చాలా వస్తున్నాయి. ప్రస్తుతం ఆర్టిఫిషయల్ ఇంటలిజెన్స్ ఇప్పుడు అన్ని రంగాలలో కిలక పాత్ర పోషిస్తుందని, రానున్న రోజుల్లో మన రాష్ట్రానికి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో చాలా ఉద్యోగ అవకాశాలు వస్తున్నా యన్నారు. డా. పి.పి. లాల్ కృష్ణ, ఎమ్.డి.సీ.ఈ.ఓ.,విశాఖ ఫార్మ సిటీ లిమిటెడ్ మాట్లా డుతూ ప్రస్తుతము ఫార్మసీ రంగంలో చాలా అద్భుతమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, ప్రస్తుత సమాజ ములో మనషి ఆరోగ్యముగా, సంతోషముగా జీవిస్తున్నారు అంటే ఫార్మాషిస్ట యొక్క గొప్పతనం ఆన్నారు. ఉషా నగిశెట్టి, ఇండియన్ బాక్సర్ మేజర్ ధ్యాన్ చంద్ అవార్డు గ్రహీత మాట్లాడారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులకు వివిధ రకాల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కళాశాల సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని సందడి చేసారు.

# పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు అట్టలు పంపిణీ



**మాడుగుల , మార్చి 13 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా విమాడుగుల మండలం లోని కస్పా జగన్నాధపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మాజీ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ శర్మ , స్కూల్ కమిటీ చైర్మన్ కర్రీ సంతోష్ ఆధ్వర్యంలో హాల్ టికెట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు ప్లాంక్, పెన్, తొమ్మిదో తరగతి విద్యార్థులు కామర్స్ బాక్సు శుభాకాంక్షలు తెలియజేస్తూ అందజేశారు. ఈ కార్యక్రమానికి క్లస్టర్ కన్వీనర్ బిశెట్టి విజయలక్ష్మి, గ్రామ శాఖ అధ్యక్షులు రాపెట్టి జోగినాయుడు, కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు సరగడం ఆదిబాబు పాల సంఘం సెక్రెటరీ బీసెట్టి జగ్గారావు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఓనూరు, నందిగారువు గ్రామాల్లో ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్



**ఏఎస్ఆర్ జిల్లా , మార్చి 13 ( మనం న్యూస్ ) :** 13, అల్లూరి జిల్లాలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకుని జిల్లా యంత్రాంగం తో కలసి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, సూపర్ ఇండెంటెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దార్, జిల్లా అధికారులతో కలిసి ఓనూరు మరియు నందిగారువు గ్రామాలను సందర్శించి, క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఏర్పాటు పనులను స్వయంగా పరిశీలించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటించే మార్గాలను హెలిఫెడ్ ను,ఓనూరు గ్రామంలో అంగన్వాడి సెంటర్ ను, ఎంపీపీ స్కూల్ లో పిల్లలతో కలిసి ముచ్చటించే ప్రాంగణాన్ని పరిశీలించారు. అక్కడ నుండి నందిగారువు లో ప్రజలతో జరిగే మాటామంతి సభా స్థలాలను కలెక్టర్, ఎస్పి తో కలసి తనిఖీ చేశారు. ఉప ముఖ్యమంత్రి తో పాల్గొనే ప్రజా ప్రతి నిధులకు, అధికారులకు ప్రోటోకాల్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు .ఈ కార్యక్రమంలో పాల్గొనే ప్రజలకు, అతిథులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నీరంతరం తాగునీరు, సభ జరుగు ప్రాంతంలో విద్యుత్ సరఫరా మరియు పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ పర్యటనలో భాగంగా చేపట్టబోయే వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై స్థానిక జిల్లా అధికారులతో సమీక్షించి, పెండింగ్ లో ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఉప ముఖ్యమంత్రి పర్యటనపై అత్యంత ప్రాధాన్యత కలిగినదని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మైల వరపు కృష్ణ తేజ, ఇంచార్జ్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వెంకటేశ్వర్రావు, డీఎస్పీ అభిషేక్, ఇన్చార్జ్ ఆర్డిఓ లోకేశ్వరరావు, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి నీలకంఠరావు, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి,ఇరిగేషన్, విద్యుత్, పిడి డ్వామా,పిడి డిఆర్డిఏ, డిఎల్ పి ఓ, రెవెన్యూ,పోలీస్,గ్రామ సర్పంచ్, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# " మత్తు వదలరా ఓ యువత "
# అను లఘు చిత్రాన్ని ప్రారంభించిన వెంకటేష్ గౌడ్

**గాజువాక , మార్చి 13 ( మనం న్యూస్ ) :** గాజువాక ప్రముఖ స్కూల్లో హాల్ లో " మత్తు వదలరా ఓ యువత " అనే మినీ మూవీ లాంచ్ ఘనంగా ప్రారంభమైంది. ఈ మూవీ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉత్తరాంధ్ర బీసీ యువజన సంఘం అధ్యక్షులు ఏకుల వెంకటేష్ గౌడ్.విచ్చేసి జి ఆర్ కె మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో యువ దర్శకులు మనోహర్ మండపర్తి. నిర్మాత గేదెల ఈశ్వరరావు సారధ్యంలో " మత్తు వదలరా ఓ యువత " అనే లఘు చిత్రానికీ " ఏకుల వెంకటేష్ గౌడ్ " క్లాప్ కొట్టి ప్రారంభించేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చిత్రం నేటి యువతకు ఒక మంచి సందేశం కలిగిన చిత్రం. ఈ మూవీలో యువత ఎలా పెడదారిన పడి దోమపానియానికి గంజాయికి డ్రగ్స్ కి కొకేన్ లాంటి మాదక ద్రవ్యాలు ద్వారా ఏ విధంగా వారి జీవితాలు నాశనం చేసుకుంటారో ఈ కథ కళ్లకు కట్టినట్టుగా ఉంటుందని ఆయన అన్నారు.దర్శక నిర్మాత






లను మరియు నటీనటులను టెక్నికల్ టీం ను ఆయన అభినందించారు. భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే మంచి సందేశం గల చిత్రాలని నిర్మించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో చిత్ర దర్శకుడ. మనోహర్ మండపర్తి.చిత్ర నిర్మాత జి ఆర్ కె మ్యూజిక్ ఛానల్ అధినేత జి ఈశ్వర్. నటి నటులు యువహీరో ఊకోటి చంద్రకాంత్. సిరసపల్లి నూకరాజు.ప్రముఖ నటులు సిరసపల్లి వెంకటరమణ.సీనియర్ నటుడు ఊకోటి నాని వెంకట్. సీనియర్ నటులు గుడివాడ శ్రీనివాస్. నూనెల పైడిరాజు. రవి శెట్టి. రెడ్డి స్వామి. ఎస్ నారాయణరావు. వైజాగ్ శ్రీనివాస్. కాకి లోకేష్.దివ్య తేజ. లక్ష్మి ప్రియ. మధు. జ్యోతి కుమారి. మంగ. మొదలగు నటీనటులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పీవీటీజీ గ్రామాలకు మౌలిక వసతులు కల్పించాలి

## స్పందనలో అధికారులకు వినతిపత్రం అందించిన జీకేవీధి ఎంపిపి

**గూడెంకొత్తవీధి , మార్చి 13 ( మనం న్యూస్ ) :** పాడేరు జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో పీవీటీజీ గ్రామాలకు తక్షణం మౌలిక వసతులు కల్పించాలని జీకేవీధి ఎంపీపీ బోయిన కుమారి, గాలికొండ పంచాయతీ సర్పంచ్ బుజ్జిబాబు అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గూడెంకొత్తవీధి మండలం గాలికొండ పంచాయతీ పరిధిలోని గోడుగురాయి, గుర్రాలగొంది, బొబ్బిలికొండ, రఘుంటా, లేతమర్రి, బుగ్గిరాయి, వైనికోట గ్రామాలు అత్యంత దూర ప్రాంత గిరిజన నివాస ప్రాంతాలుగా ఉన్నాయని తెలిపారు. ఈ గ్రామాల్లో మౌలిక వసతుల కొరత తీవ్రంగా ఉందని పేర్కొన్నారు. గ్రామాలకు సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో మండల కేంద్ర సమీప పట్టణాలకు చేరుకోవడం ప్రజలకు కష్టంగా మారిందన్నారు. ముఖ్యంగా అత్యవసర వైద్య పరిస్థితుల్లో గర్భిణీలు, వృద్ధులు, రోగులు ఆసుపత్రులకు చేరుకోవడం






చాలా కష్టంగా ఉందని తెలిపారు. అదేవిధంగా గ్రామాల్లో భద్రమైన తాగునీటి సదుపాయాలు లేకపోవడంతో గ్రామస్థులు తాగునీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. ఆరోగ్య సేవలు కూడా సరైన స్థాయిలో అందుబాటులో లేకపోవడంతో అత్యవసర వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే పాఠశాల మౌలిక వసతులు, రవాణా సౌకర్యాల కొరత కారణంగా అనేక మంది పిల్లలు చదువు కొనసాగించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆయా గ్రామాలకు రహదారుల నిర్మాణం, భద్రమైన తాగునీటి సదుపాయాలు, అత్యవసర వైద్య సేవలు, విద్యా సదుపాయాల అభివృద్ధి వంటి మౌలిక వసతులు తక్షణం కల్పించాలని అధికారులను ఎంపీపీ బోయిన కుమారి, సర్పంచ్ బుజ్జిబాబు కోరారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని త్వరితగతిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గాలికొండ పంచాయితీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కవయిత్రిగా ప్రత్యేక స్థానం సంపాదించిన మహనీయురాలు మొల్ల

## అదనపు ఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు

**పార్వతీపురం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ) , మార్చి 13 :** ఆతుకూరిమొల్లమాంబ(కుమ్మరి మొల్ల) జయంతి సందర్భంగా, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆమె చిత్రపటానికి అదనపు ఎస్పీ ఎం.వెంకటేశ్వర రావు, పోలీస్ అధికారుల సిబ్బంది పూలమాల వేసి,పుష్పాలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. అదనపు ఎస్పీ ఎం.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ తెలుగు సాహిత్య చరిత్రలో మహిళా కవయిత్రిగా ప్రత్యేక స్థానం సంపాదించిన మహనీయురాలు మొల్ల అని గుర్తుచేసారు. సాధారణ కుటుంబంలో జన్మించిన మొల్ల, కులాన్నిబట్టి కుమ్మరి మొల్ల అని వ్యవహరించబడుచూ, తన ప్రతిభతో గొప్ప కవయిత్రిగా ఎదిగి తెలుగు సాహిత్యానికి చిరస్థాయిగా నిలిచే సేవలు చేశారన్నారు. ఆమె ప్రసిద్ధ గ్రంథమైన మొల్ల రామాయణం రచించారు. ఇది 6 కాండాలలో, సుమారు 870 పద్యాలతో సరళమైన, మధురమైన తెలుగు భాషలో ఉండడం వల్ల సామాన్య ప్రజలు కూడా సులభంగా అర్థం చేసుకునే విధంగా ఉంటుంది. అప్పటి కాలంలో మహిళలకు సాహిత్య రంగంలో అవకాశాలు తక్కువగా ఉన్నప్పటికీ, మొల్ల తన ప్రతిభతో అందరిని ఆకట్టుకున్నారని, అందుకే ఆమెను తెలుగు సాహిత్యంలో గొప్ప కవయిత్రిగా గౌరవిస్తారని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఎస్బీ సిఐ రమణమూర్తి, ఏఆర్ ఆర్ఐలు నాయుడు, రాంబాబు, ఏ ఏ ఓ సతీష్ బాబు, ఎస్సైలు, ఆర్ఎస్సై లు ఎస్బీ, డిసిఆర్బి, డిపిఓ, ఏఆర్, కమ్యూనికేషన్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొని ఘన నివాళులర్పించారు.

# హెచ్‌పీవీ టీకాతో గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణ

## సీలేరు పీహెచ్‌సీలో కార్యక్రమం ప్రారంభం



**గూడెంకొత్తవీధి , మార్చి 13 ( మనం న్యూస్ ) :** మహిళలను గర్భాశయ ముఖ క్యాన్సర్ నుంచి రక్షించడమే లక్ష్యంగా హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని జిల్లా మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ సర్విలెన్స్ ఆఫీసర్ డాక్టర్ వి. అఖిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కేన్సర్ రహిత సమాజ నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకొని బాలికల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నదన్నారు. ముఖ్యంగా 14 సంవత్సరాలు నిండిన బాలికలు తప్పనిసరిగా హెచ్‌పీవీ టీకా వేయించుకోవాలని సూచించారు. ఈ టీకా గర్భాశయ ముఖ క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. మన దేశంలో మహిళల్లో వచ్చే క్యాన్సర్లలో గర్భాశయ ముఖ క్యాన్సర్ రెండవ స్థానంలో ఉందని, దీనిపై అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. బాలికలు మరియు మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, కేన్సర్ గురించి భయ పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే మహిళల్లో పెరుగుతున్న రొమ్ము క్యాన్సర్ పై కూడా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సరైన సమయంలో పరీక్షలు చేయించుకోవడం టీకాలు వేయించుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ఎన్. త్రినాధ్ పర్యవేక్షణలో స్టాఫ్ నర్స్ జాని రాణి, హెల్త్ సెక్రటరీ ఎం. గౌరమ్మ, సెకండ్ ఏఎన్‌ఎం కె.వి.ఎన్. కుమారి, ఫార్మసీ ఆఫీసర్ జి. సాయి కృష్ణ, ఫీడర్ అంబులెన్స్ డ్రైవర్ డి. వెంకటేష్, ఎంఎన్‌ఓ కె. రాజారావు తదితరులు పాల్గొన్నారు. ఈ టీకా కార్యక్రమం ద్వారా బాలికలకు ఆరోగ్య రక్షణ కల్పిస్తూ భవిష్యత్తులో గర్భాశయ ముఖ క్యాన్సర్‌ను తగ్గించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు.

# ఒకే అంబులెన్స్ లో 12 మంది వ్యాధిగ్రస్తులు

## గిరిజన ప్రాణాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం



**డుంబ్రిగుడ, మార్చి 13 ( మనం న్యూస్ ) :** ప్రజల ఆరోగ్యం పట్ల పూర్తిగా నిర్లక్ష్యం జరుగుతుందని సిపిఎం పార్టీ డుంబ్రిగుడ నాయకులు పాంగి సురేష్ కుమార్ చెప్పారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక విలేకరులకు ప్రకటన విడుదల చేశారు. పాడేరు జిల్లా ఆసుపత్రి నుండి విశాఖపట్నం కేజీహెచ్ కు తరలించడానికి అంబులెన్సు దొరకపోవడం చాలా విడ్డూరం అన్నారు. గర్భిణీ స్త్రీలను విశాఖపట్నం పంపించినప్పుడు కనీసం ఒక నర్సును కూడా అందుబాటులో ఉంచకపోవడం బాధాకరం అన్నారు. మార్గమధ్యంలో ప్రసవం జరిగితే పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు. వివరాల్లోకి వెలితే డుంబ్రిగూడ మండలం గసబ పంచాయతీ, గసబ గ్రామానికి చెందిన పాంగి. చిన్ని ప్రసవ నిమిత్తం అరుకు వేలి సిహెచ్సీ లో మూడు రోజుల క్రితం జ్వాయినింగ్ అయ్యిందని, అక్కడ నుండి పాడేరు జిల్లా ఆసుపత్రి లో తరలించడం జరిగిందని, మరల ఆమెకు సరిపడా రక్తం లేదని కేజిహెచ్ కు పంపించరనీ చెప్పారు. ఒకే అంబులెన్సు లో 12మందికి ఎక్కించరనీ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రం అయినా పాడేరులో ఇన్ని కష్టాలు తప్పడం లేదని చెప్పారు. అల్లూరి జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీఓ వెంటనే స్పందించి అంబులెన్సు కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా ఆసుపత్రి పాడేరు లో మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# డ్రగ్స్ వద్దు బ్రో పోస్టర్ ఆవిష్కరించిన సినీ నటి రెజీనా కసాండ్రా



**శ్రీకాకుళం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ) , మార్చి 13 :** శ్రీకాకుళం పాలకొండ రోడ్డులో జరిగిన ఒక ప్రైవేట్ కార్యక్రమానికి విచ్చేసిన సినీ నటి రెజీనా కసాండ్రాతో కలిసి మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం శ్రీకాకుళం టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. ఈశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా “డ్రగ్స్ వద్దు బ్రో”, “నారీ శక్తి”, “శక్తి యాప్” పోస్టర్లను సినీ నటి రెజీనా కసాండ్రా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చు కోవాలని ఆమె పిలుపునిచ్చారు. సమాజంలో డ్రగ్స్ వినియోగాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అదేవిధంగా ఆపద సమయంలో శక్తి యాప్ ద్వారా పోలీసు వారి సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మి, పోలీసు సిబ్బంది , యువత పాల్గొన్నారు.

# ఘనంగా 22వ జాతీయ పెడోడాంటిక్స్ పీజీ కన్వెన్షన్



**భీమునిపట్నం , మార్చి 13 ( మనం న్యూస్ ) :** ఉత్తరాంధ్రలో ప్రతిష్టాత్మకంగా పేరుగాంచిన అనిల్ నీరుకొండ దంత వైద్య కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 22వ భారత పెడోడాంటిక్స్ మరియు ప్రివెంటివ్ డెంటిస్ట్రీ (ISPPD) పీజీ కన్వెన్షన్ ఘనంగా జరుగుతోంది. మార్చి 12 నుండి 14 వరకు జరుగుతున్న ఈ జాతీయ స్థాయి సదస్సుకు దేశంలోని వివిధ దంత వైద్య కళాశాలల నుండి సుమారు 1500 మంది పీజీ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొంటున్నారు. ఈ మహాసభకు దేశవ్యాప్తంగా ఉన్న దంత వైద్య నిపుణుల నుండి అత్యంత మంచి స్పందన లభిస్తోంది. సదస్సు మొదటి రోజు అనిల్ నీరుకొండ దంత వైద్య కళాశాలలో నిర్వహించిన ప్రీ-కన్వెన్షన్ కోర్సులు మరియు పరిశోధన పేపర్ ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. దాదాపు 1000 మంది పీజీ విద్యార్థులు తమ పరిశోధనలు, క్లినికల్ కేసులు ప్రదర్శించారు. మార్చి 13న విశాఖపట్నంలోని రాడిసన్ బ్లూ హోటల్లో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రజల్లో ముఖ్యంగా పాఠశాల విద్యార్థులలో దంత ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం ఎంతో అవసరం అని ఆయన పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎల్. వంశీ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ ఈ మూడు రోజుల జాతీయ సదస్సు ద్వారా విద్యార్థులు ఆధునిక దంత వైద్య పరిజ్ఞానం, కొత్త చికిత్సా పద్ధతులు, పరిశోధనలో తాజా అభివృద్ధులను తెలుసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ మహాసభ నిర్వహణలో డా. చంద్ర శేఖర్ రెడ్డి (సీఈఓ), ఆర్గనైజింగ్ చైర్మన్ డా. చైతన్య రామ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. బాలకృష్ణ మరియు అధ్యాపకులు కీలక పాత్ర పోషించారు.

# పదవ తరగతి విద్యార్థులకు ప్లాంకులు, పెన్నులు పంపిణీ



**ముంచంగిపుట్టు , మార్చి 13 ( మనం న్యూస్ ) :** పదవ తరగతి విద్యార్థులకు ఈ నెల 16 నుండి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ముంచంగిపుట్టు మండలం పెదగూడ పంచాయతీ లోనీ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ ఉన్నత బాలురు పాఠశాలలో చదువుతున్న 22 మంది పదవ తరగతి విద్యార్థులకు. మంచం పుట్టు మండల టిడిపి అధ్యక్షురాలు కిలో సన్యాసమ్మ సొంత నిధులతో సమకూర్చిన ప్లాంకులు పెన్నులు అంద జేశారు .ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ త్వరలో పదవ తరగతి పరీక్ష రాయనున్న విద్యార్థిని విద్యార్థులలు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి, ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆమె ఆకాంక్షించారు, పరీక్షల్లో విద్యార్థుల ను ప్రోత్సహించాలని ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించమని తెలిపారు, విద్యార్థిదశలో పదవ తరగతి పరీక్షలు అత్యంత కీలకమైనదని తెలిపారు, విద్యార్థులం తా మంచి ఏకాగ్రతతో పరీక్షాలలో పాల్గొనలని సూచించి.పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సీతారాం, ,మండల కోశాధి కారి వంతల జగదీష్, పెద గూడ పంచాయతీ అధ్యక్షులు వంతల సుభాష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ చెట్టి నవీన్ కుమార్, పాంగి హరీష్,బూత్ ఇంచార్జి వంతల నాగేశ్వరావు, గ్రామ కార్యదర్శి గబడు లంబుదార్, అడిక టియ రుక్మందర్, టీడీపీ నాయకుడు సుకంజి, గౌరి శంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అడవులలో మంటలు నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలి



**చింతపల్లి, మార్చి 13 ( మనం న్యూస్ ) :** అడవుల్లో మంటలు నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని చింతపల్లి ఫారెస్ట్ రేంజ్ అధికారి బి. అప్పారావు తెలిపారు. స్థానిక అటవీ శాఖ సిబ్బంది డౌనూరు వారపు సంతలో అడవుల్లో మంటలు నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజ్ అధికారి బి. అప్పారావు మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాల నుంచి వారపు సంతకు వచ్చిన గిరిజనులను సమీకరించి వారికి అవగాహన కల్పించారు. అడవీ ప్రాంతాలకు వెళ్లే సమయంలో అగ్గిపెట్టెలు, చుట్టలు, బీడీలు, సిగరెట్లు మండించి నిర్లక్ష్యంగా పడవేయరాదని హెచ్చరించారు. వేసవి కాలంలో ఎండల తీవ్రత పెరగడంతో అటవీ ప్రాంతాల్లో ఎండిన ఆకులు, పొదలు అగ్నికి ఆహుతై భారీగా అడవి సంపద నాశనం అవుతున్న దని తెలిపారు. ఒక చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద అగ్ని ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని, అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా కాఫీ తోటలు, జీడి తోటల వద్ద అగ్గి లైన్లు వేయేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, నిర్లక్ష్యం చేయరాదని చెప్పారు. అడవుల్లో ఎక్కడైనా మంటలు కనిపించినప్పుడు వెంటనే అటవీ శాఖకు సమాచారం అందించి మంటలను ఆర్పేందుకు సహకరించాలని కోరారు. అడవీ ప్రాంతాలకు వేట కోసం వెళ్లడం, మందే వస్తువులను తీసుకెళ్లడం చట్టపరంగా నేరమని ఆయన స్పష్టం చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో డౌనూరు సెక్షన్ సిబ్బంది పీ.వరహాలబాబు, ఎఫ్‌బీఓ వినోద్ కుమార్, సుమిత్ర, ఏబీఓలు మరియు ఇతర అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

# వంట గ్యాస్ పెట్రోలియం పై ప్రభుత్వం కీలక ప్రకటన

**- డీలర్లు, వ్యాపారులు, దళారుల అతి చర్యలపై మండిపాటు**



**చోడవరం , మార్చి 13 ( మనం న్యూస్ )** : ఇటీవల ఇరాన్ ఇజ్రాయిల్ అమెరికా యూత్ యుద్ధాల నేపథ్యంలో కొందరు గ్యాస్ కంపెనీల డీలర్లు పెట్రోలియం సరఫరా దారులు అతి చర్యలతో వినియోగదారులు ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వ్యాపారులు, దళారులు అతి చర్యలతో వినియోగదారులు, ప్రజలు బిక్కు బిక్కుమంటూ వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ తదితర ఉత్పత్తు లు, సరఫరా పై తీవ్ర భయాందోళనలకు గురి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పెట్రోలియం, వంట గ్యాస్ ఉత్పత్తులకు ఎటువంటి కొరత లేదని కేంద్ర పెట్రోలియం శాఖ స్పష్టం చేసింది. ఎల్పిజి ఉత్పత్తిని 30 శాతం వరకు పెంచామని రాష్ట్రాల కు అవసరమైన కిరోసిన్ సైతం సరఫరా చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది. ఈ నేపథ్యంలో ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురి కావద్దని తెలియ జేసింది., మరియు పానిక్ బుకింగ్ చేయవద్దని తెలిపింది. నిత్యావసర వస్తువుల ఉత్పత్తుల సరఫరాలో అక్రమాల కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వాలు హెచ్చరిస్తున్నాయి. గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకున్నా డెలివరీ కాకపోతే వినియోగ దారులు ఫిర్యాదు చేయాలని ఆయిల్ కంపెనీలు సూచించాయి. కేంద్రం కొత్త నిబంధనల ప్రకారం బుకింగ్ చేసిన తర్వాత సుమారు రెండున్నర రోజుల్లో సిలిండర్ డెలివరీ చేయాల్సి ఉంటుంది. డెలివరీ ఆలస్యం అయితే ఇండేన్ గ్యాస్ వినియోగదారులు 1800-2333-555 లేదా 7718955555కు, భారత్ గ్యాస్ కస్టమర్లు 1800-22-4344 లేదా 771501 2345కు, HP గ్యాస్ వినియోగ దారులు 1800-2333-555 లేదా 9493602222కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు.

# భక్తుల సౌకర్యార్థం కొండపై అనధికార షాపుల తొలగింపు..ప్రత్యేక డ్రైవ్ నిర్వహణ

**సింహాచలం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ) , మార్చి 13** : సింహాచల పుణ్యక్షేత్రానికి విచ్చే సే వేలాది మంది భక్తుల సౌకర్యార్థం మరియు రాబోయే పర్వదినాలను దృష్టిలో ఉంచుకుని, కొండపై బస్టాండ్ ఆవరణలో ఉన్న అనధికార షాపులను తొలగించినట్లు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జె. వెంకట్రావు ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలో జరగనున్న స్వామి వారి కల్యాణం అత్యంత ప్రతిష్ఠాత్మక మైన నిజరూప దర్శనం (చందనోత్సవం) సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు చేపట్టారు. బస్టాండ్ ఆవరణలో భక్తులు బస్సులు ఎక్కే సమయంలో ఎండకు



ఇబ్బంది పడకుండా తాత్కాలిక షెడ్ల నిర్మాణం క్యూలైన్ల ఏర్పాటు కోసం ఖాళీ స్థలాన్ని సిద్ధం చేస్తున్నట్లు ఈవో తెలిపారు. రద్దీ సమయాల్లో భక్తుల విలువైన వస్తువులు, నగదు బంగారం చోరీకి గురికాకుండా ఉండడానికి, తగినంత ఖాళీ ప్రదేశం ఉండేలా చూడటం ద్వారా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. భక్తులకు అవసరమైన మౌలిక వసతులను బస్టాండ్ ఆవరణలో మరింత మెరుగుపరచనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ డ్రైవ్ లీజెస్ డిపార్ట్మెంట్ ఏ.ఈ.ఓ పి. జగ్గారావు, సూపరింటెండెంట్ జి.ఎన్. సత్యవాణి ఆధ్వర్యంలో, దేవస్థానం గార్డులు సిబ్బంది సహకారంతో నిర్వహించ బడింది. భక్తుల ప్రయాణ సౌలభ్యం కోసం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల అప్పన్న స్వామి భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భక్తుల భద్రత సౌకర్యమే మా ప్రథమ ప్రాధాన్యత. రాబోయే పెద్ద ఉత్సవాల దృష్ట్యా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపడుతున్నామన్నారు.






# అంతర్రాష్ట్ర ఆర్వి నగర్ - పాలగడ్డ రహదారి పనులు వేగవంతం చేయాలి

**డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు డీసీసీ కార్యదర్శి కారే శ్రీనివాసు విజ్ఞప్తి**

**గూడెంకొత్తవీధి , మార్చి 13 ( మనం న్యూస్ )** : నాలుగు రాష్ట్రాల సరిహద్దులను అనుసంధానించే ఆర్వి నగర్ -పాలగడ్డ అంతర్రాష్ట్ర రహదారి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను డీసీసీ కార్యదర్శి కారే శ్రీనివాసు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడెంకొత్తవీధి మండలం లోని ఆర్వి నగర్-పాలగడ్డ మధ్య నిర్మాణంలో ఉన్న ఈ అంతర్రాష్ట్ర రహదారి పనులు నత్తనడకన సాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం 2025 సెప్టెంబర్ నెలలో ఈ రహదారి పనులు ప్రారంభమైనప్పటికీ ఇప్పటివరకు పూర్తి స్థాయి పనులు ప్రారంభం కాకుండా కేవలం వెట్ మిక్స్‌తో గోతులు పూడ్చడం వరకు మాత్రమే పరిమితమయ్యాయని తెలిపారు. ఈ రహదారి ద్వారా ఆంధ్రప్రదేశ్‌తో పాటు సమీపంలోని తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు రాకపోకలు సులభమవుతాయని, గిరిజన ప్రాంత ప్రజలకు ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అయితే పనులు ఆలస్యమవు తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో త్వరగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నప్పటికీ సంబంధిత ఆర్ అండ్



బి అధికారులు పనులను వేగవంతం చేయడంలో నిర్లక్ష్యం చూపుతున్నారని కారే శ్రీనివాసు విమర్శించారు. త్వరలో గిరిజన ప్రాంతానికి రానున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి ఆర్వి నగర్-పాలగడ్డ అంతర్రాష్ట్ర రహదారి పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ రహదారి అభివృద్ధి జరిగితే నాలుగు రాష్ట్రాల మధ్య రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు గిరిజన ప్రాంత అభివృద్ధికి దోహదం చేస్తుందని తెలిపారు.

## గుడిలోవలో విత్తన గుళికలపై అవగాహన



**ఆనందపురం , మార్చి 13 ( మనం న్యూస్ )** : రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో గుడిలోవ గ్రామంలో విత్తన గుళికల తయారీ విధానంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ ప్రతినిధి చక్రవర్తి రైతులకు విత్తన గుళికల తయారీ విధానం, వాటి ఉపయోగాల గురించి వివరించారు. వర్షాధార భూముల్లో విత్తన గుళికలు ఉపయోగించడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంలో ఉపయోగించే పద్ధతులపై కూడా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీఆర్పీ కొండమ్మ, టీఐసీఆర్పీలు గౌరీ కుమారి పాల్గొని రైతులకు విత్తన గుళికల తయారీ విధానాన్ని ప్రదర్శించారు. రైతులు ఆసక్తిగా పాల్గొని సందేహాలు నివృత్తి చేసుకున్నారు. అధికారులు రైతులు తమ పొలాల్లో ఈ విధానాన్ని అమలు చేయాలని సూచించారు.

# ఏపీ పదో తరగతి విద్యార్థులకు ఊరట

**- 'నిమిషం' టెన్షన్ లేదు, కాకపోతే కండిషన్స్ అప్లై**

**విశాఖపట్నం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ) , మార్చి 13** : ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి పరీక్షలు ఈ నెల 16 నుంచి ప్రారంభంకానున్నాయి. మొత్తం 6,40,916మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. మొత్తం 3,415 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ ఏడాది టెన్త్ విద్యార్థుల కోసం కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విద్యార్థులు ఎగ్జామ్ సెంటర్లకు వెళ్లేందుకు ఇబ్బందిపడకుండా.. హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్ ముద్రించారు. మొబైల్‌తో స్కాన్ చేసి పరీక్ష కేంద్రం ఎక్కడుందో ఈజీగా తెలుసుకోవచ్చు. ముఖ్యంగా పట్టణాలు, నగరాల్లో విద్యార్థులకు ఎగ్జామ్ సెంటర్ల విషయంలో ఇబ్బందులు ఉన్నాయి. ఈ విషయాన్ని గమనించి క్యూఆర్ కోడ్ తీసుకొచ్చారు. అంతేకాదు పదో తరగతి హాల్‌టికెట్‌పై పరీక్షలకు సంబంధించిన వివరాలు కూడా ముద్రించారు. అలాగే రెండు పరీక్షల మధ్య సెలవులు వచ్చేలా టైం టేబుల్ ఉంది. అంతేకాదు టెన్త్ విద్యార్థులు హాల్‌టికెట్ చూపించి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఆర్టీసీ బస్సుల్లో ఎగ్జామ్ సెంటర్‌కు వెళ్లడానికి ఉపయోగంగా ఉంటుంది. అంతేకాదు ఏపీ ప్రభుత్వం నిమిషం నిబంధనను కూడా పక్కన పెట్టింది. ప్రతి రోజూ పరీక్ష ఉదయం 9.30గంటలకు ప్రారంభం అవుతుంది.. మధ్యాహ్నం 12.45 వరకు కొనసాగుతుంది. అయితే ఎగ్జామ్ సెంటర్‌లలోకి విద్యార్థులను ఉదయం 8.30 గంటల నుంచే పరీక్షా కేంద్రం ఉన్న ప్రాంగణంలోకి అనుమతిస్తారని అధికారులు తెలిపారు. అయితే ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే పరీక్ష ప్రారంభమైన అరగంట తర్వాత కూడా అనుమతిస్తామన్నారు. ఏప్రిల్ 4వ తేదీ నుంచి పదోతరగతి పరీక్షలకు సంబంధించిన విద్యార్థుల జవాబుపత్రాల మూల్యాంకనం ప్రారంభం అవుతుంది. ఏప్రిల్ 13 వరకు మూల్యాంకన కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వాల్యుయేషన్ ఉంటుంది. ఇంటర్ వాల్యుయేషన్ కోసం 26 జిల్లా కేంద్రాల్లో స్పెషల్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నారు అధికారులు. ఈ సెంటర్లకు క్యాంపు అధికారులుగా ఆయా జిల్లాలకు చెందిన విద్యాధికారులు ఉంటారు. ఒక్కో అసిస్టెంట్ ఎగ్జామినర్‌కు రోజుకు 40 చొప్పున జవాబుపత్రాలు మాత్రమే ఇస్తారు. అంతేకాదు మూల్యాంకనం తర్వాత మార్కుల లెక్కింపులో తప్పులకు ఆస్కారం లేకుండా ట్యాబ్‌ల్లో నమోదు చేసే విధానం తీసుకొస్తున్నారు అధికారులు.

## జనసేన పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి : సుర్ల వీరేంద్ర కుమార్



చింతపల్లి , మార్చి 13 ( మనం న్యూస్ ) : జనసేన పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి జయప్రదం చేయాలని జనసేన పార్టీ నాయకుడు సుర్ల వీరేంద్ర కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ 2014 మార్చి 14న ఆవిర్భవించి నేటితో 13 సంవత్సరాలు పూర్తి చేసుకుని 14వ సంవత్సరంలోకి అడుగుపెట్టిందని తెలిపారు. గడిచిన పదమూడు సంవత్సరాలుగా జనసేన పార్టీ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజలతో మమేకమై పనిచేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో గత వైకాపా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై జనసేన పార్టీ రాజీలేని పోరాటం సాగించిందని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలనే లక్ష్యంతో భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం పార్టీలతో కూటమిగా ఏర్పడి కేంద్రం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాల ఏర్పాటులో జనసేన పార్టీ కీలక పాత్ర పోషించిందన్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసిన అన్ని స్థానాల్లో విజయం సాధించడం జనసేన పార్టీకి ప్రజలు చూపిన విశ్వాసానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా జనసేన పార్టీతో పాటు కూటమి పార్టీల బలపరిచిన అభ్యర్థుల విజయానికి పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేయాలని ఆయన కోరారు. అలాగే శనివారం పాడేరు పర్యటనకు రానున్న జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పర్యటనను విజయవంతం చేయడానికి అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.

## అరకులో లోన్ కన్సల్టెన్సీ



అరకులోయ , మార్చి 13 ( మనం న్యూస్ ) : ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకులోయ నియోజకవర్గం మండల కేంద్రం పద్మాపురం పంచాయతీ జ్యోతి సినిమా హాల్ కూడలి సమీపంలో రాజధాని జంక్షన్ అనుకొని, కిషోర్ బ్యాంకు లోన్ కన్సల్టెన్సీ శుక్రవారం ప్రారంభోత్సవం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాఅరకులోయ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి ఏపీ ఆర్టీసీ విజయనగరం రీజనల్ జోన్ చైర్మన్ దొన్ను దొన్నుదొర ప్రారంభిం చారు. వారు మాట్లా డుతూ అరకు ఏజెన్సీ ప్రాంతంలో బ్యాంకు లోన్ కన్సల్టెన్సీ సేవలు ప్రారంభించడం ఎంతో అభినం దనీయమని, ప్రజలందరూ లోన్ కన్సల్టెన్సీ ఉపయోగించి వివిధ అభివృద్ధి కార్యక్రమాల కు ఆర్థిక భరోసా కల్పించుకోవాలని వారు తెలిపారు. లోన్ కన్సల్టెన్సీ ప్రజలందరూ ఉపయోగిం చుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. దుకాణం యాజమాన్యం మాట్లాడుతూ కిషోర్ లోన్ కన్సల్టెన్సీ అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని మా ద్వారా అతి తక్కువ వడ్డీతో రుణాలు బ్యాంకు నుండి లభించే ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. పర్సనల్ లోన్ బిజినెస్‌లోన్ కొత్త పాత వాహనాల లోన్ గృహ నిర్మాణం ఋణం, స్థిరాస్తి మీద లోను ముద్ర రుణం, అన్ని ప్రాంతాల వారికి లోన్ సదుపాయం కల్పిస్తామని వారు తెలిపారు. ఉద్యోగులకు పేస్లిప్ లేదా పే సర్టిఫికెట్ తప్పనిసరి ఉండాలని వారు తెలిపారు, 79891 68 267 ఫోన్ నెంబర్ కు సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని కిషోర్ లోన్ కన్సల్టెన్సీ యాజమాన్యం శుక్రవారం ఒక పత్రిక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి పెద్దలబుడు సర్పంచ్ దాసుబబు, టిడిపి శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలింత మృతిపై కుటుంబ సభ్యులు ఆందోళన



పాతపట్నం , మార్చి 13 ( మనం న్యూస్ ) : శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండల కేంద్రంలో బాలింత మృతిపై కుటుంబ సభ్యులు శుక్రవారం ఆందోళనకు దిగారు. స్థానిక ఓ ప్రైవేట్ హాస్పిటల్లో డెలివరీ అయిన బాలింత రెండు రోజుల తరువాత చికిత్స పొందుతూ మరణించడంపై కుటుంబ సభ్యులు ఆసుపత్రి వద్ద ఆందోళన చేపట్టి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళితే.. ఆసుపత్రి డాక్టర్ ఎం సంతోష్ తెలిపిన వివరాలు ప్రకారం సదరు మరణించిన మహిళ తమ హాస్పిటల్ లో ప్రసవించిందని అప్పటికే ఆమెకు ఒంట్లో రక్తశాతం తక్కువగా ఉండడం వల్ల ఆమెను రక్తం అందించడానికి కుటుంబ సభ్యులకు తెలిపి రక్తం ఎక్కించడం జరిగిందని, అయితే రక్తం ఎక్కించిన 15 నిమిషాలకు ఆమె శరీరం స్పందించక పోవడం కారణంగా శ్రీకాకుళం రిమ్స్ కు రిఫర్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మృతిరాలి తల్లి తెలిపిన వివరాలు ప్రకారం తమ అమ్మాయి ప్రసవానికి ప్రైవేట్ హాస్పిటల్లో చేర్పించిన తరువాత ఆపరేషన్ ప్రసవం జరిగిందని, ప్రసవించిన రెండురోజులు బాగానే ఉందని తరువాత శరీరంలో రక్తం తక్కువ వుండడం వల్ల రక్తాన్ని ఎక్కించారని, అయితే రక్తం ఎక్కించిన 15 నిమిషాలకే చెయ్యి నొప్పికలిగిందని, వెంటనే ఎక్కించిన రక్తాని అక్కడతో ఎక్కించడం ఆపేసారని, అక్కడనుండి శ్రీకాకుళం రిమ్స్ కు రిఫర్ చేసారని, రిమ్స్ డాక్టర్లు కూడా పరిస్థితి విషమించిందని అయినా రిమ్స్ డాక్టర్లు వైద్యం చేసినప్పటికీ ప్రయోజనం లేక ఆమె మరణించిందని వాపోయారు. దీంతో మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు పాతపట్నం ప్రైవేట్ హాస్పిటల్ వద్దకువచ్చి ఆందోళనకు దిగారు.

## నిధులు మంజూరుపై రాష్ట్ర వ్యవసాయ మంత్రి కి కృతజ్ఞతలు

### కోటబొమ్మాళి ఏఎంసీ ఛైర్మన్ బగాది శేషగిరిరావు

నిమ్మాడ ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ) : కోటబొమ్మాళి వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) భవనం ఆధునికీకరణతో పాటు మౌలిక వసతుల అభివృద్ధికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవతో రూ. 3 కోట్లు 20 లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల కోటబొమ్మాళి ఏఎంసీ ఛైర్మన్ బగాది శేషగిరిరావు మార్కెట్ కమిటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు నిమ్మాడలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రిని కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ కమిటీ భవనాన్ని ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయడం వల్ల రైతులకు, వ్యాపారులకు మరింత సౌకర్యాలు కలుగుతాయని పేర్కొన్నారు. ఛైర్మన్ చాంబర్ మరియు మీటింగ్ హాల్ నిర్మాణానికి రూ. 55 లక్షలు కేటాయించగా, ప్రహరీ గోడ నిర్మాణం గేట్ల ఏర్పాటు కోసం రూ. 1.50 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.అదేవిధంగా కార్యాలయ భవనం ఆధునికీకరణకు రూ. 25 లక్షలు కేటాయించారని చెప్పారు. ఇక చీపుర్లుపాడు వద్ద కొత్త మార్కెట్ యార్డు మంజూరు చేయడంతో పాటు సంబంధిత మౌలిక వసతుల అభివృద్ధికి రూ. 90 లక్షలు కేటాయించడం విశేషమని అన్నారు. మొత్తంగా రూ. 3 కోట్లు 20 లక్షల నిధులు మంజూరు కావడం ద్వారా కోటబొమ్మాళి మార్కెట్ కమిటీ మరింత బలోపేతం అవుతుందని, రైతులకు మార్కెటింగ్ సదుపాయాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.మార్కెట్ కమిటీల అభివృద్ధి రైతులకు ప్రత్యక్షంగా ఉపయోగపడుతుందని, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. మంజూరైన నిధులతో అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభించి, రైతులకు మెరుగైన సేవలు అందించాలనే దిశగా చర్యలు తీసుకోవాలని మంత్రి వర్యులు సూచించారు. తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీసు కార్యాలయంలో కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు

అనకాపల్లి , మార్చి 13 ( మనం న్యూస్ ) : అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రముఖ కవయిత్రి, అక్షర తపస్విని మొల్ల జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఇతర పోలీసు అధికారులు పాల్గొని, మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.?ఈ సందర్భంగా అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన రావు మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో జన్మించిన మొల్ల తన అద్భుత ప్రతిభతో 'మొల్ల రామాయణాన్ని' సామాన్యులకు సైతం అర్థమయ్యే అత్యంత సరళమైన తెలుగులో రచించి చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు.ఎటువంటి రాజపోషణ ఆశించకుండా, కేవలం భక్తితో ఆమె చేసిన అక్షర కృషి నేటి తరానికి, ముఖ్యంగా మహిళా సాధికారతకు గొప్ప స్ఫూర్తి. తెలుగు జాతి గర్వించదగ్గ కవయిత్రిగా ఆమె విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్ బండ్‌తో పాటు పలు ప్రధాన నగరాల్లో ప్రతిష్ఠించడం ఆమె గొప్పతనానికి నిదర్శనం.ఆమె పట్టుదల సాహిత్య సేవను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన రావులతో పాటు, డీఎస్పీ జీ.ఆర్.ఆర్. మోహన్, ఇన్‌స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బాల సూర్యారావు, సేనం రమేష్, దేవుళ్ళు, పిల్లా రమేష్, ఎస్సైలు ప్రసాద్, రమణయ్య జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది పాల్గొని మొల్ల కి పుష్పాంజలి ఘటించారు.

## అంతర్జాతీయ మహిళా రైతు సంవత్సర వేడుకలు : కిమిడి నాగార్జున

శ్రీకాకుళం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ) : అంతర్జాతీయ మహిళా రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కిమిడి నాగర్జున అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్ల పుడితే ఇల్లు పండుగ అంటారు, కానీ ఆ ఆడపిల్ల సమాజంలో గౌరవం కోసం అడుగు బయటపెడితే ఆ ఇల్లు సమాజం పండుగ చేసుకుంటుంది.మహిళలు ఇళ్లకు మాత్రమే పరిమితం కాదు, వారు ఇళ్లను నడిపించగలరు, సమాజాన్ని మార్చగలరు, ప్రపంచాన్ని నడిపించగలరు,విద్య, ఉద్యోగం, క్రీడలు, రాజకీయాలు, వ్యాపారం ఇలా ఏ రంగంలో చూసినా మహిళలు తమ ప్రతిభను నిరూపిస్తున్నారు అని తెలిపారు.అమ్మగా ప్రేమను, అక్కగా ఆప్యాయతను, భార్యగా బాధ్యతను, కూతురిగా సంతోషాన్ని పంచే స్త్రీ, తన కష్టాలతో ఒక కుటుంబాన్ని బలంగా నిర్మిస్తుందన్నారు.ఒక మహిళను గౌరవిస్తే, ఒక కుటుంబాన్ని గౌరవించినట్లే, ఒక సమాజాన్ని గౌరవించినట్లే అని పేర్కొన్నారు. 2026వ సంవత్సరంలో డీసీసీబీ ద్వారా మహిళలకు అవగాహన కార్యక్రమాలు,విధాన మార్పులు మరియు పెట్టుబడుల ద్వారా మహిళా రైతులను బలోపేతం చేయడమే లక్ష్యంగా కృషి చేస్తామని డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున తెలిపారు.అనంతరం ది జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ వారు అందిస్తున్న ప్రయోజనాలను ప్రజలకు తెలియపరచుట కోసం ప్రచారరధం లను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నాబార్డ్ డిడిఎమ్ నాగార్జున , సోషల్ ఆక్టివిస్ట్ లోరా ఎల్ కిశోర్ , మాధవి గణపతి , జనరల్ మేనేజర్ వాసు,డీసీసీబీ బ్యాంక్ మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

# మహారాష్ట్రియన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు అందుకున్న మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి.అహమ్మద్




**విశాఖపట్నం, మార్చి 13 ( మనం న్యూస్ ) :** మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహమ్మద్, ప్రపంచ ఆభరణాల రిటైల్ రంగ రూపును, సమాజాన్ని విస్తృతంగా మార్చడంలో తన దూరదృష్టి గల నాయకత్వం, పోషించిన కీలక తోడ్పాటుకు గుర్తింపుగా, 'లోక్‌మత్ మహారాష్ట్రియన్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్స్ 2026'లో ప్రతిష్టాత్మకమైన 'బిజినెస్ భూషణ్' అవార్డుతో సత్కరించబడ్డారు. ప్రతిష్టాత్మకమైన గేట్‌వే ఆఫ్ ఇండియా వద్ద జరిగిన ఈ అవార్డుల ప్రదానోత్సవంలో ప్రముఖ విధాన నిర్ణేతలు, పరిశ్రమ నాయకులు, వ్యాపార మరియు వినోద రంగాలకు చెందిన ప్రముఖ వ్యక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, లోక్‌మత్ చైర్మన్ విజయ్ దర్దా తో పాటుగా మంత్రులు, అధికారులు మరియు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. లోక్‌మత్ మీడియా గ్రూప్ ద్వారా ప్రదానం చేయబడిన ఈ అవార్డులు, పరిశ్రమలను గణనీయంగా తీర్చిదిద్దడంలో, సమాజానికి అర్థవంతంగా తోడ్పాటు నందించటంలో చూపిన ముందు చూపు, పోషించిన నాయకత్వం , సాధించిన విజయాల ఆధారంగా వ్యక్తులను గౌరవిస్తాయి. అహమ్మద్ కు అందించిన ఈ గుర్తింపు ఆయన అద్భుతమైన వ్యవస్థాపక ప్రయాణాన్ని, మలబార్ గోల్డ్ బ్రాండ్ ను తీర్చిదిద్దటం లో మరియు 5వ అతిపెద్ద ప్రపంచ ఆభరణాల రిటైలర్, భారత సంతతికి చెందిన అతిపెద్ద ఆభరణాల రిటైలర్‌గా అవతరించడంలో ఆయన పోషించిన పాత్రను వెల్లడిస్తుం ది. ఈ గౌరవం అందుకున్న అనంతరం కృతజ్ఞతలు తెలిపిన మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహమ్మద్ మాట్లా డుతూ, "లోక్‌మత్ మహారాష్ట్రియన్ ఆఫ్ ది ఇయర్ అవార్డులలో బిజినెస్ భూషణ్ అవార్డును అందుకోవడం గౌరవంగా భావిస్తున్నా ను. ఈ గుర్తింపు మొత్తం మల బార్ కుటుంబం యొక్క సమిష్టి అంకిత భావాన్ని ,మా కస్టమర్లు సంవత్సరాలుగా మాపై ఉంచిన నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది. బాధ్యత, సమగ్రత, సమాజానికి శాశ్వ త విలువను సృష్టించాలనే నిబద్ధతతో మార్గనిర్దేశం చేయబడి, తాము చేసే ప్రతి పనిలోనూ రాణించడాన్ని కొనసాగిస్తూనే, వాటాదారుల సమిష్టి వృద్ధి సూత్రంపై మా ప్రయాణం ప్రారంభమైనది" అని అన్నారు.

# 87వ వార్డ్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**విశాఖపట్నం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ), మార్చి 13 :** గాజువాక నియోజకవర్గంలోని 87వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర అధ్యక్షులు గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాస రావు, రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాధం (జగన్) పాల్గొన్నారు. 87వ వార్డ్ పరిధిలో సుమారు కోట్ల రూపాయలతో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు, రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాధం (జగన్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తూ సంక్షేమ పథకాలను అందిస్తుందని, సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకుంటే ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సందర్భంగా బొండా జగన్నాధం (జగన్) మాట్లాడుతూ నన్ను నమ్మి గెలిపించిన వార్డు ప్రజలకు వమ్ము చేయకుండా వార్డ్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నానని వార్డులో అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు సుమారు యాభై కోట్ల నిధులు రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సహకారంతో మంజూరు చేయించుకొని ఆ పనులు జరిపిస్తున్నామన్నారు.

ఈ కార్యక్ర మంలో వార్డు అధ్యక్షులు విజయరామరాజు, బిజెపి జిల్లా సెక్రెటరీ లక్ష్మరాజు సోమరాజు, జనసేన అధ్యక్షులు సిరసపల్లి కనకరాజు, సెక్రెటరీ బొట్టా ప్రకాష్, సీనియర్ నాయ కులు డివి అప్పారావు, ప్రగడ దానయ్య, పావడ వెంకట రమణ మూర్తి, కే శ్రీనివాస్ నాయుడు, ద్రోణాద్రి అప్పల నాయుడు, బొడ్డేటి సత్తిబాబు, కదుపుల్ల శ్రీను, కణితి ఈశ్వరరావు, భాగ్యలక్ష్మి, జాన్ రమేష్, సుందర్ సునీల్, వై భాస్కరరావు, పోతల కృష్ణ,దాలయ్య, ఆది నారాయణ, సూరిబాబు, మూర్తి,కిరణ్,తుట్టా పైడిరాజు,రవికాంత్, సంద్రన రాజేష్, వై నాగేశ్వర రావు, రంజిత్, తిరుమల నగర్ అసోసియేషన్ సభ్యులు, గణేష్ నగర్ అసోసియేషన్ సభ్యులు, సిద్ధార్థ నగర్ అసోసియేషన్ సభ్యులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నూకాలమ్మ ఉత్సవాల గోడ పత్రిక ను ఆవిష్కరించిన గంటా



**భీమునిపట్నం , మార్చి 13 ( మనం న్యూస్ ):** భీమిలి గ్రామ దేవత నూకాలమ్మ ఉత్సవాలు ఈ నెల 17వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించిన గోడ పత్రిక ను భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు శుక్రవారం ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు నూకాలమ్మ ఉత్సవాలలో పాల్గొంటారు కాసుక భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఉత్సవ కమిటీకి సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు విజయ్ బాబు, ఉత్సవ కమిటీ సభ్యులు మారోజు సత్య ప్రసాదరావు ( గొల్లబాబు), శిల్లా కరుణాకర్ రెడ్డి, గంటా నూకరాజు, గాదు యశ్వంత్ కుమార్, వుసిరికల తాతాజీ, రెండో వార్డు కార్పొరేటర్ గాదు చిన్ని కుమారి లక్ష్మి, మైలపల్లి షణ్ముఖరావు, గొలగాని నరేంద్ర, వాసుపల్లి కొండబాబు, కనకల అప్పలనాయుడు, కంచర్ల కామేష్, అర్థపాక గురునాథ్, రాంభుక్త ప్రభాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కలిగొట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ




**భీమునిపట్నం , మార్చి 13 ( మనం న్యూస్ ) :**కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యం లో రంజాన్ పర్వదినం సందర్భముగా భీమిలి జామియా మసీదు నందు ప్రతీ సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా 25 పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను శుక్రవారం పంపిణీ చేసినట్లు ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరాం తెలియచేసారు. నెలకు సరపడా నిత్యావసరాలు అయిన బియ్యం, పంచదార, సేమియా, కందిపప్పు, గోధుమ పిండి, ఆయిల్ ప్యాకెట్, జీడిపప్పు, కిస్మిస్, నెయ్యి, సబ్బులు తదితర నిత్యావసర వస్తువులు ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో జామియా మసీద్ ముస్లిం మత పెద్దలు, ఎండీ తాజుద్దీన్, ఎండీ వారిష్, షైక్ సుభాని, ఎండీ మూసా మరియు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# విశాఖలో ఫిజిక్స్ వాలా విద్యాపీఠ్

**విశాఖపట్నం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ) , మార్చి 13 :** జాతీయస్థాయి పోటీ పరీక్షలైన జేఈఈ, నీట్, ఫౌండేషన్ కోర్సులకు సంబంధించి తర్ఫీదు నిచ్చేందుకు నెలకొల్పిన ఫిజిక్స్ వాలా విద్యాపీఠ్ విశాఖలో తమ శాఖను ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్లో మొట్టమొదటి కేంద్రంగా దీన్ని ప్రారంభించినట్టు సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అమిత్ సింగ్ రాథోర్ వెల్లడించారు. ఈ మేరకు ఆఫ్లైన్ విద్యాపీఠాన్ని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శుక్రవారం ద్వారకానగర్ మొదటి లైన్ లో ప్రారంభించారు. దేశంలో 215 బ్రాంచీలు కలిగిన తమ విద్యాపీఠ్ విశాఖలో నెల కొల్పిన ఈ కేంద్రం ద్వారా సుమారు 750 మంది విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చేందుకు అవసరమైన రీతిలో దీన్ని తీర్చిదిద్దామన్నారు. ఆధునిక వసతులతో కూడిన క్లాస్ రూమ్ లతో పాటు విద్యార్థులకు మంచి స్టడీ మెటీరియల్, అనుభవజ్ఞులైన అధ్యాపకుల చే ఉత్తమ శిక్షణను అందిస్తున్నామని చెప్పారు. పోటీ పరీక్షల విషయంలో విద్యార్థులు తమ వద్ద తర్ఫీదు పొంది జాతీయ స్థాయి ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నట్లు తెలిపారు. విజయవాడలో కూడా ఆంధ్రప్రదేశ్ కు సంబంధించిన రెండో బ్యాచ్ బ్రాంచ్ ప్రారంభిస్తామని చెప్పారు. ఫిజిక్స్ వాలా విద్యాపీఠ్ ప్రారంభం పలు జాతీయస్థాయి విద్యా సంస్థలు విశాఖలో నెలకొల్పడం అభినందనీయమని




విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఫిజిక్స్ వాలా విద్యాపీఠ్ ను ఆయన రిబ్బన్ కత్తిరించి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోటీ యుగంలో విద్యార్థులకు సరైన శిక్షణ ఇచ్చే సంస్థలు ఎంతైనా అవసరమని దాని దృష్టిలో ఉంచుకొని విశాఖలో ఫిజిక్స్ వాలా వంటి జాతీయ స్థాయి సంస్థలు నెలకొల్పడం ముదావహం అన్నారు. సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అమిత్ సింగ్ రాథోర్, బిజినెస్ హెడ్ నిశాంత్ మిశ్రా, మహమ్మద్ నజీర్,సుధాకర్ రెడ్డి, శ్రీనివాస రావు ఈ కార్యక్రమంలో పాల్గొని సంస్థ బ్రోచర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఫ్యాకల్టీ సభ్యులు అనేకమంది పాల్గొన్నారు.

# పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ మూడవ విడత నిధుల విడుదల

**అల్లూరి సీతారామరాజు జిల్లాకు 62.32 కోట్లు,**
**పోలవరం జిల్లాకు 24.56 కోట్ల నిధులు రైతుల ఖాతాలకు జమ : జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్**

**ఏఎస్ఆర్ జిల్లా (పాడేరు), మార్చి 13 ( మనం న్యూస్ ) :** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపడుతున్న పీఎం కిసాన్ (22వ విడత), అన్నదాత సుఖీభవ (3వ విడత) నిధుల విడుదల రెండు జిల్లాల రైతులకు వ్యవసాయంలో పెట్టుబడిలో సాయంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఐటిడిఏ కాఫీ హౌస్ నందు అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ నిధులను అల్లూరి సీతారామరాజు జిల్లాలో 1,03,864 రైతులకు 62.32 కోట్లు, పోలవరం జిల్లాలో 40,358 రైతులకు 24.56 కోట్లు వెరసి మొత్తం రెండు జిల్లాల పరిధిలోని 1,44,222 మంది రైతులకు 86.88 కోట్ల రూపాయల నిధులను చెక్ రూపంలో రైతులకు అంద జేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడో విడత నిధులను పీఎం కిసాన్ నిధులతో కలిపి ప్రతి రైతు అకౌంట్ లో 6000 జమ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రధాన కేంద్రాలలో ప్రత్యక్ష ప్రసార ఏర్పాట్లు చేసామన్నారు.





ఈ కార్యక్రమంలో పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతు సంతోషంగా ఉంటేనే అందరం సంతోషంగా, సుభిక్షంగా ఉంటామన్నారు. జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం రైతు జీవితానికి నమ్మకంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి, జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు, లగిశపల్లి సర్పంచ్ లకె. పార్వతమ్మ, మినుములూరు సర్పంచ్ చిట్టెమ్మ, పాడేరు ఎంపీపీ సునే. రత్నకుమారి, పాడేరు ఏఎంసీ చైర్మన్ యం. మంగ తల్లి, పాడేరు పిఏసిఎస్ చైర్మన్ దప్పోడి. వెంకటరమణ, పాడేరు మాజీ ఎంపిటిసి బొర్రా విజయ, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ బి ఎస్ నంద్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి బాలకర్ణ, పాడేరు వ్యవసాయ శాఖ అసిస్టెంట్ అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రభాకర్ రావు, పాడేరు మండల వ్యవసాయ అధికారి ఏరా. శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతు సోదరులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ఆదర్శ రైతులు మరియు మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జాతీయ లోక్ అదాలత్

**జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు**


**విశాఖపట్నం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ), మార్చి 13 :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలోని అన్ని న్యాయ స్థానాలలో 2026 మార్చ్14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న సివిల్, చెక్ బౌన్స్, బ్యాంకింగ్, మోటార్ ప్రమాదాల నష్ట పరిహారాలు, సెక్షన్ 138 నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం కింద కేసులు, బ్యాంకు & మనీ రికవరీ కేసులు, ల్యాండ్ అక్విజిషన్ కేసులు, కార్మిక & కుటుంబ తగాదాలు (విడా కులు మినహా), పారిశ్రామిక వివాదాలు, రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు పరిష్కరించు కోవచ్చని ఆయన వివరించారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ కేసులను పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, న్యాయ సేవా సదన్, విశాఖపట్నంలో లేదా ఫోన్: 0891-2560414, 2575046 ,అలాగే మండల న్యాయ సేవా సంఘాలు (భీమిలి, గాజువాక, అనకాపల్లి, నర్సీపట్నం, ఎలమంచిలి, చోడవరం, మాడుగుల, అరకు, చింతపల్లి, పాడేరు)లో సంప్రదించ వచ్చని తెలిపారు.

### వేద శాస్త్ర అగమ విద్వత్ సదస్సుకు

# పరీక్షకులుగా సీతారామాచార్యులు



**విశాఖపట్నం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ), మార్చి 13 :** టీటీడీ దేవస్థానం నిర్వహించే 29వ శ్రీ వెంకటేశ్వర వేద శాస్త్ర అగమ విద్వత్ సదస్సుకు పరీక్షకులుగా కే సీతారామచార్యులను దేవస్థానం ఎంపిక చేసే ఆహ్వానించారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుని సేవలో అభినందన మందారం వేద శాస్త్ర పారంగతులు, ఆగమ కోవిదులు కె. సీతారామాచార్యులు కి సవినయ వందనపూర్వక అభినందనలు. తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహించే 29వ శ్రీ వేంకటేశ్వర వేద శాస్త్ర ఆగమ విద్వత్ సదస్సుకు మిమ్మల్ని పరీక్షకులుగా ఆహ్వానించడం, మీ నిరంతర శాస్త్ర సాధనకు దక్కిన అరుదైన గౌరవం. ధర్మగిరి వేద విజ్ఞాన పీఠం వంటి పవిత్ర వేదికపై, పంచ రాత్రాగమ పూర్వ భాగం వంటి నిగూఢ శాస్త్రంలో విద్వాంసుల ప్రతిభను పరీక్షించే బాధ్యత మీకు దక్కడం మా అందరికీ ఎంతో గర్వ కారణం అంటూ పలువురు అభి మానులు అభినందనలు తెలుపుతున్నారు.





# మనం ఉత్తరాంధ్ర

## రీజినల్ బ్యూరోకు ఘన సత్కారం

**విశాఖపట్నం/ హైదరాబాద్ , మార్చి 13 ( మనం న్యూస్ ) :** మనం దినపత్రిక ఉత్తరాంధ్ర రీజినల్ బ్యూరో ఎంవిఎస్ జి.తిలక్ కు పత్రిక యాజమాన్యం ఘనంగా సత్కరించింది. మనం దినపత్రిక ఆంధ్రప్రదేశ్ లో సంచలన కథనాలు ప్రచురిస్తూ ఎంత ప్రజాదరణ పొందుతూ అనేక సమస్యలు పరిష్కరించే దిశగా పయనిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఆంధ్రప్రదేశ్ లో ఉత్తరాంధ్ర ప్రాంతం లో పత్రికను మరింత అభివృద్ధి చేసే విషయమై పత్రిక ఎడిటర్ వీ రమేష్ తో చర్చించేందుకుగాను తిలక్ హైదరాబాదులో గల ప్రధాన కార్యాలయంలో ఎండి నీ కలిసి పత్రిక అభివృద్ధిపై చేపట్టవలసిన అంశాలను చర్చించారు, అనతి కాలంలోనే ఉత్తరాంధ్ర లో సంచలన కథనాలు ప్రచురిస్తూ, అన్ని ప్రాంతాల్లో పత్రికకు గుర్తింపు తీసుకువచ్చే విధంగా కృషి చేస్తున్న ఎంవిఎస్ జి.తిలక్ కృషి ని ఎండి అభినందించారు. ఈ సందర్భంగా మనం దినపత్రిక సిబ్బందితో కలిసి తిలక్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ,తెలంగాణ మనం అసోసియేట్ ఎడిటర్ కృష్ణ, ఏపీ తెలంగాణ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ మదనయ్య, ఏపీ తెలంగాణ నెట్వర్క్ ఇన్చార్జ్ విజయ్, తెలంగాణ స్టేట్ బ్యూరో వేదాంత, తెలంగాణ క్రైమ్ బ్యూరో శర్మ పాల్గొన్నారు.